# ఎసిబి వలలో..
# మున్సిపల్ చేప..



**కాంట్రాక్టర్ నుండి 50వేలు**
**లంచం తీసుకుంటుండగా..**
**పట్టుబడ్డ మున్సిపల్ ఏఈ**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: లంచం కోసం.. కాంట్రాక్టర్‌ను రెండు నెలలుగా వేదింపుల గురిచేసిన మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను బుధవారం కరీంనగర్ జిల్లా ఎసిబి (అవినీతి నిరోధక శాఖ) డిఎస్పి విజయ్ కుమార్ ఆయన బృందం పక్క స్కెచ్ వేసి ప్లాన్ ప్రకారం కాంట్రాక్టర్ సంతోష్ నుండి 50వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో సంచలనం రేపింది. ఎసిబి అధికారులు వెల్లడించిన వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎన్ సుధాకర్ రెడ్డి ఈ మున్సిపాలిటీ పరిధిలో తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన డ్రైనేజీ మురికి కాల్వను 17లక్షల రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకుని జనవరిలోనే పనులు పూర్తి చేసారు. 2లో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 16, ఏప్రిల్ 2026 16 పేజీలు




16లో

## సిబిఎస్ఈ పది ఫలితాలలో
## పారమిత విద్యార్థుల ప్రభంజనం

## జాతీయ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు




16లో

# వంటింట్లో వనవాసం..

- హోటల్లో సిలిండర్ విలాసం!
- సామాన్యుడి గ్యాస్ బ్లాక్ బస్టర్..
- అధికారుల కళ్లు గప్పి హోటల్‌కు షిఫ్ట్!
- బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్ల దందా..
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు
- ఒక్కో సిలిండర్ ధర 2500 నుండి 3000 రూపాయలు
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం

2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేదవాడి వంటింట్లో మంట పుట్టించేలా గ్యాస్ మాఫియా రెచ్చిపోతోంది. సామాన్యు డి ఆకలి తీర్చాల్సిన గృహ వినియోగ సిలిండర్లు దారి మళ్లుతున్నాయి. ఇంటి అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ సిలిండర్లు చీకటి దందాతో యథేచ్ఛగా హోటళ్లు, వాణిజ్య కేంద్రాలకు చేరుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల అండదండలతోనే ఈ బ్లాక్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వినియోగదారుల వెతలు..**

మాఫియా పండగ అంతర్జాతీయ పరిస్థితులు, ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం సాకుగా చూపి రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు.






# వంటింట్లో వనవాసం..

### హోటల్లో సిలిండర్ విలాసం!
### సామాన్యుడి గ్యాస్ బ్లాక్ బస్టర్..
### అధికారుల కళ్లు గప్పి హోటల్‌కు షిఫ్ట్!
### బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్ల దందా..
### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు
### ఒక్కో సిలిండర్ ధర 2500 నుండి 3000 రూపాయలు
### పట్టించుకోని జిల్లా యంత్రాంగం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పేదవాడి వంటింట్లో మంట పుట్టించేలా గ్యాస్ మాఫియా రెచ్చిపోతోంది. సామాన్యుడి ఆకలి తీర్చాల్సిన గృహ వినియోగ సిలిండర్లు దారి మళ్లుతున్నాయి. ఇంటి అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ సిలిండర్లు చీకటి దందాతో యథేచ్ఛగా హోటళ్లు, వాణిజ్య కేంద్రాలకు చేరుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల అండదండలతోనే ఈ బ్లాక్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వినియోగదారుల వెతలు.. మాఫియా పండగ అంతర్జాతీయ పరిస్థితులు, ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం సాకుగా చూపి రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. సామాన్యుడు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే వారాల తరబడి వెయిటింగ్ లిస్ట్ చూపిస్తున్న యంత్రాంగం, అదనపు సొమ్ము చెల్లిస్తే గంటల వ్యవధిలోనే సిలిండర్లను డెలివరీ చేస్తోంది. ఒకవైపు గృహ వినియోగదారులకు గ్యాస్ అందక కట్టెల పొయ్యే గతి అవుతుంటే, మరోవైపు వేల సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లు టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, గప్‌చుప్ సెంటర్లు, స్వీట్ హౌస్‌లు, టీ స్టాళ్ల వద్ద ఎక్కడా చూసిన దర్శనమిస్తున్నాయి.

**గుట్టుగా సాగుతున్న అక్రమ మార్కెట్ బ్లాక్ రేటు:**

ఒక్కో డొమెస్టిక్ సిలిండర్‌ను రూ. 2500 నుండి రూ. 3000 వరకు విక్రయిస్తూ అక్రమార్కులు సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు.

**కమర్షియల్ మాఫియా:**

కమర్షియల్ సిలిండర్ ధర రూ. 6000 వరకు పలుకుతుండటంతో, హోటల్ నిర్వాహకులు తక్కువ ధరకు లభించే గృహ వినియోగ సిలిండర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

**అధికారుల మౌనం:**

ఈ అక్రమాలు కళ్లముందే జరుగుతున్నా, పౌరసరఫరాల శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీ మామూళ్ల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధ్వాన్నంగా క్షేత్రస్థాయి పరిస్థితి:**

ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని ప్రకటనలు ఇస్తున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం నిలిచిపోవడం, టోల్ ఫ్రీ నంబర్లు పనిచేయకపోవడంతో సామాన్యులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు సైతం గ్యాస్ దొరక్క ఉపాధి కోల్పోయే స్థితికి చేరుకున్నారు. ప్రజల డిమాండ్ వెంటనే జిల్లా స్థాయిలో ప్రత్యేక విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి హోటళ్లు, కమర్షియల్ కేంద్రాలపై దాడులు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్లను పక్కదారి పట్టించే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందిస్తుందో లేక మామూలుగానే వ్యవహరిస్తుందో వేచి చూడాలి.

# ఎసిబి వలలో.. మున్సిపల్ చేప..

### కాంట్రాక్టర్ నుండి 50వేలు లంచం తీసుకుంటుండగా..
### పట్టబడ్డ మున్సిపల్ ఏఈ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** లంచం కోసం.. కాంట్రాక్టర్‌ను రెండు నెలలుగా వేదింపుల గురిచేసిన మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను బుధవారం కరీంనగర్ జిల్లా ఎసిబి (అవినీతి నిరోదక శాఖ) డిఎస్పి విజయ్ ఎకుమార్ ఆయన బృందం పక్క స్కెచ్ వేసి ప్లాన్ ప్రకారం కాంట్రాక్టర్ సంతోష్ నుండి 50వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో సంచలనం రేపింది. ఎసిబి అధికారులు వెల్లడించిన వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎన్ సుధాకర్ రెడ్డి ఈ మున్సిపాలిటీ పరిధిలో తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన డ్రైనేజీ మురికి కాల్వను 17లక్షల రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకుని జనవరిలోనే పనులు పూర్తి చేసారు. ఆ సంబంధిత పనికి బిల్లు ఎంబి రికార్డు చేయడానికి ఎఈ సుధాకర్ రెడ్డి కాంట్రాక్టర్‌ను లక్ష రూపాయలు లంచం డిమాండ్ చేయగా, వేదింపులు బరించలేక కాంట్రాక్టర్ సంతోష్ 50వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం ఒక పథకం ప్రకారంగా జిల్లా ఆవినీతి నిరోదక శాఖ అధికారులను ఆశ్రయించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఒక పథకం రచించిన అధికారులు బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని అర్టిసీ డిపో చౌరస్తా వద్ద ఏఈ సుధాకర్ రెడ్డి, బాధితుడి నుండి 50వేల రూపాయలు లంచం నగదు రూపంలో తీసుకుంటుండగా ఒక్కసారిగా అధికారులు మెరుపుదాడి చేసి పట్టుకున్నారు. నిందితుడి నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పట్టబడ్డ ఏఈని సొమ్ముతో సహా హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయానికి తీసుకువచ్చి, ఏఈ గదిలో కూర్చోబెట్టి ఆ కాంట్రాక్ట్ పనికి సంబంధించిన రికార్టులను ఎంబిలను తనిఖీ చేసి అవసరమున్న వాటిని ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన అన్ని పూర్వ పరాలను అధికారులు ఏఈ సుధాకర్ రెడ్డిపై పలు ప్రశ్నల వర్షం కురిపించి రికార్డు చేసుకున్నారు. అనంతరం ఎసిబి డిఎస్పి విజయ్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలను అధికారికంగా ప్రకటించారు. లంచం తీసుకున్నట్లు నిజానిర్దారణ కావడంతో ఏఈ సుధాకర్ రెడ్డిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడిని కరీంనగర్ పట్టణంలోని స్పెషల్ జడ్జ్ ఫర్ ఎస్పిఈ ఆండ్ ఎసిబి కేసుల కోర్టులో హాజరుపర్చనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసుపై లోతైన విచారణ కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఎవరైన, ఏ ప్రభుత్వ శాఖకు చెందిన అధికారులైన లంచం డిమాండ్ చేస్తే.. టోల్‌ఫ్రీ ఎసిబి నెంబర్ 1064, ఎసిబి వాట్సాప్ నెంబర్ 94404 46106కు తక్షణమే సమాచారం అందించాలని ఎసిబి అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఫోన్ చేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవల్సిన అవసరం లేదని ఎసిబి అధికారి విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎసిబి కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




**హుజురాబాద్ డివిజన్ ప్రభుత్వ శాఖల్లో.. వేసవి షాక్..**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో గడిచిన కొద్ది మాసాల క్రితమే జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో పక్కా సమాచారం మేరకు జిల్లా ఆవినీతి నిరోదక శాఖ ఒక్కసారిగా 29.12.2025 నాడు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారి గదిలో మూడు గంటల పాటు ఎసిబి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసారు. కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని కార్యాలయంలో ఏవిధంగా దృవీకరంచని 41,170 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌ఆర్‌ఎస్ రికార్డులకు సంబంధించిన పలు దస్తావేజులను స్వాధీనం చేసుకోవడమే కాక, మున్సిపాలిటీలో జరిగిన డిజీల్ కుంభకోణంపై అధికారులు అనేక దృవపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై ఎసిబి అధికారుల విచారణ ఇలా కొనసాగుతుండగానే నాలుగు మాసాల వ్యవధిలోనే జిల్లా ఎసిబి అధికారులు హుజురాబాద్ మున్సిపాలటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై డేఘా కన్ను వేసి ఒక్కసారిగా బుధవారం కొరడ జులిపించడంతో హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలలో ఆవినీతి లంచాలు మేసే అధికారులు భుజాలు తడుముకుంటున్నారు. ఇప్పటికే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు గడిచిన రెండు మాసాల కాలంలో నూతనంగా ఇండ్ల నిర్మించే వారి దగ్గర నుండి మీడియేటర్ల ద్వారా అందులో ముఖ్యంగా ఇండ్ల నిర్మాణాలకు నక్షలు (ప్లానర్స్) నుండి ఫోన్‌పేల ద్వారా టౌన్ ప్లానింగ్ అధికారుల బంధువులకు పెద్ద మొత్తంలో మనీ ట్రాన్‌క్షన్ జరిగినట్లు అవినీతి నిరోదక శాఖ అధికారులకు పక్కా ఆధారాలు లభించినట్లు తెలిసింది. జమ్మికుంట పట్టణంలో నలుగురు సభ్యులు కల్గిన ఒక ప్రైవేట్ పార్టీ ఎక్కడెక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయో.. పరిశీలించి ఆ నిర్మాణాలలో చిన్న, చితక తప్పిదాలను వెతికిపట్టి ఆ ఇంటి యజమానులపై టౌన్ ప్లానింగ్ అధికారులకు అనేక ఫిర్యాదులు చేసారు. అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు ఇండ్లు నిర్మించుకునే యజమానుల వద్దకు వెళ్లి ఫలానా వారు మీపై ఫిర్యాదు చేసారు.. మీకు పర్మిషన్ ఇవ్వడం జరగదు.. మీకు పనులు కావు.. ఏదైన ఉంటే వారితో మాట్లాడుకోవాలంటూ సూచనలు చేస్తూ.. ఇప్పటికి అనేక మంది వద్ద పెద్ద మొత్తంలో నగదు గుంజినట్లు ఎసిబి అధికారుల పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది. రానున్న కొద్ది రోజుల్లో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ శాఖల కార్యాలయాలలో మరో మారు ఎసిబి అధికారుల దాడి జరిగే ప్రమాదం పొంచి ఉందని ప్రభాతవార్త విచారణలో వెల్లడైంది.

# ప్రమాదాల నివారణపై ఫోకస్

### ప్రమాదాల నివారణ కమిటీల ఏర్పాటు
### ప్రమాదాలకు దారితీస్తున్న అతివేగం, నిర్లక్ష్యం
### హెల్మెట్ ధరించాలంటున్న పోలీసులు
### మూల మలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలి
### అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ

**ప్రభాతవార్త, సిరిసిల్ల బ్యూరో : :** రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండడంతో నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కూడా చేయిస్తున్నారు. జరుగుతున్న ప్రమాదాలు అందరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పది కాలాలపాటు బ్రతకాల్సిన వారు అనుకోని రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారు. కొందరు తీవ్ర గాయాల పాలై వికలాంగులుగా మారుతున్నారు. దీంతో పరిస్థితులను గమనిస్తున్న పోలీస్ శాఖ ప్రమాదాల నివారణ పై దృష్టి సారించింది. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ ప్రమాదాల సంఖ్యను తగ్గిస్తున్నారు. అయినప్పటికీ మానవ తప్పిదాల కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు. వాటిని పాటించకపోతే ప్రమాదాల నుండి బయటపడటం కష్టమని చెప్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సీసీ కెమెరాలను కూడా పట్టణాల్లో, గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు కూడా ముందుకు వచ్చి సహకరిస్తుండడంతో పట్టణాల్లో, గ్రామాల్లో కెమెరాలు ఏర్పాటు చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. జిల్లాలలో సైతం ప్రమాదాల నివారణ పై పోలీస్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అతివేగం, నిర్లక్ష్యం పనికిరాదని చెబుతున్నారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మూలమలుపుల వద్ద జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడపవద్దని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దని, పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులు ఎక్కువ శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారు. హెల్మెట్ ధరిస్తే ఎక్కువ శాతం మేరకు ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. కొందరు హెల్మెట్ పెట్టుకున్నప్పటికీ క్లిప్పులు సక్రమంగా పెట్టకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు గాయాల పాలవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు జరగగా పలువురు మృత్యువాత పడ్డారు. ఎక్కువగా బైక్ పై ప్రయాణించిన వారే మృత్యువాత పడ్డట్లు పోలీసు గణాంకాలు తెలుపుతున్నాయి. నిత్యం పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. హెల్మెట్ ధరించకపోయినా, వాహనాల ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోయినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన ఫైన్ విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు కూడా నమోదు చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడుపుతూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తూ పోలీస్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బు తిమ్మాయ్యపల్లి గ్రామానికి చెందిన ధ్యాగెటి మల్లేశం తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన ఏలేటి కమలాకర్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురకంటి ముత్యం రెడ్డి, పుండ్ర మధు, గండి హరికృష్ణ, గడ్డం గంగయ్య, శ్రీనివాస్, నరేష్, శ్రీకర్ పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం లేని చోట పదవి ఎందుకు?

ప్రజా పక్షాన పోరాటానికే సిద్ధం

బీర్ పూర్ మండల కార్యకర్త లతో మాజి మంత్రి జీవన్ రెడ్డి

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలానికి చెందిన సహచరుల సమావేశాన్ని మాజి మంత్రి జీవన్ రెడ్డి బీర్పూర్ మండల కేంద్రం లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మాజి మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది కేసీఆర్ గారి పట్టుదల మరియు కార్యదీక్షత వల్లనేనని, ఆయనను కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా చూడలేమని, తెలంగాణ ఉద్యమ నేతగా ఆయన స్థానం సుస్థిరమని స్థానిక నాయకుల తో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, గతంలో జరిగిన అభివృద్ధి పనులనే చూపిస్తున్నారు తప్ప కొత్తగా సాధించిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్ దూరదృష్టితోనే పల్లె ప్రగతి గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్ గారిదేనని వారు కొనియాడారు. ఊరు ఊరుకో వైకుంఠధామం, ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు మరియు క్రీడా మైదానాల ఏర్పాటు కేసీఆర్ గారి దూరదృష్టికి నిదర్శనం. హరితహారం ద్వారా పల్లెలను పచ్చగా మార్చిన ఘనత ఆయనది అని గుర్తు చేశారు. నిధుల మళ్లింపు సర్పంచ్ ల ఇబ్బందులుప్రస్తుత ప్రభుత్వ పాలనలో సర్పంచ్ ల హక్కులను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ ల వద్ద ఉండాల్సిన చెక్ పవర్ ఎంపీఓ ఆఫీసుల్లో ఉండటం సరికాదని, వాటిని వెంటనే సర్పంచ్ లకే అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల హక్కులు కాపాడలేనప్పుడు మరియు ఆత్మగౌరవం దక్కనప్పుడు పదవుల కంటే ప్రజా పక్షాన ఉండి పోరాడటమే మిన్న అని స్పష్టం చేశారు. మేడిగడ్డ పునర్నిర్మాణంపై నిరక్ష్యం మేడిగడ్డ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ గారిని దోషిగా చూపే ప్రయత్నం చేస్తోందే తప్ప, పునర్నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కేవలం రెండు పిల్లర్ల మరమ్మతులు చేస్తే సరిపోయే దానికి కాలయాపన చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని మండిపడ్డారు. రోళ్లవాగు కట్ట పునర్నిర్మాణం మరియు ప్రాణహిత జలాల తరలింపుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మళ్లీ సస్యశ్యామలం కావాలంటే కేసీఆర్ గారి నాయకత్వం అవసరమని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఇంతకాలం తనకు మద్దతు గా నిలిచిన అభిమానులు శ్రేయోభిలాషులు, ఇకముందు సాగిపోయే తన ప్రయాణం లో మద్దతు గా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున జీవన్ రెడ్డి అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని ఏకధాటిగా మద్దతు తెలుపుతూ మీ వెంటే మా ప్రయాణం అంటు అభిమానం చాటుకున్నారు.

# యువత మత్తుకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి

పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**యువత మత్తుకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖిఖిమత్తు వదలండి మైదానంలోకి రండిఖిఖి అనే నినాదంతో యువతను వ్యసనాలకు దూరంగా ఉంచి క్రీడల వైపు ప్రోత్సహించేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, యువత మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వైపు మళ్లీ తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, క్రీడల్లో రాణించి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా కూడా ఉద్యోగ అవకాశాలు సాధించవచ్చని, యు వత వీటిని స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేయాలని ఆయన సూచించారు.



అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పిలుపు మేరకు ఎమ్మెల్యే విజయరమణ రావు సహకారంతో యువత డ్రగ్స్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేలా ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ నాయకులు తిరుమలేశ్ యాదవ్, ఆయుభ్ భాయ్, అభినయ్ గౌడ్, మధుకర్, శ్రవణ్, జడల రాజు, రాహుల్, అజయ్ యాదవ్, దేవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, రాకేష్, వాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో వెలుగు దీప్తి బస్సు

ఏడాది పూర్తి చేసుకున్న మండల సమాఖ్య ప్రయాణం బస్సు

వ్యాపారంలో భళా అనిపించిన మహిళా సంఘం

నిబద్ధతకు నిదర్శనం అయిన డ్రైవర్, కండక్టర్లకు ఘన సన్మానం

**జూలపల్లి, ప్రభాతవార్త:**వెలుగు దీప్తి మండల సమాఖ్య సామాజిక బాధ్యతతో పాటు ఆర్థిక పరిపుష్టి దిశగా అడుగులు వేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. జూలపల్లి మండలానికి చెందిన సమాఖ్య ఆధ్వర్యంలో ఒక బస్సును కొనుగోలు చేసి, దానిని గోదావరిఖని ఆర్టీసీ డిపోకు అద్దె ప్రాతిపదికన అప్పగించి నేటికి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ ఏడాది కాలంలో బస్సు నిర్వహణ ద్వారా సంఘానికి ఆశించిన స్థాయిలో మెరుగైన లాభాలు రావడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బస్సును ఎంతో బాధ్యతాయుతంగా నడుపుతూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూసుకున్న డ్రైవర్, కండక్టర్లను సంఘం ప్రత్యేకంగా అభినందించింది. వారి నిరంతర కృషి, అంకితభావం వల్లే ఈ లాభాలు



సాధ్యమయ్యాయని గుర్తిస్తూ, వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. స్వయం సహాయక సంఘాలు ఇలాంటి వినూత్న వ్యాపార రంగాల్లోకి రావడం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావచ్చని ఈ కార్యక్రమం నిరూపించింది. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సమాఖ్య ప్రతినిధులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుధాకర్, సీసీలు ఆనంద్, అనిత, రాధా, ఇందిర, నాయకులు పాతకుల అనిల్, మద్దపల్లి శ్రీనివాస్, మానుమండ్ల శ్రీనివాస్, మహిళా సంఘ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

కోర్టు తీర్పు మేరకు కరీంనగర్ జైలుకు నిందితుడు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి గోదావరిఖని కోర్టు రెండు రోజుల జైలు శిక్ష విధించింది. రామగుండం ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో మద్యం తాగి వాహనం నడుపుతూ ముగ్గురు పట్టుబడగా, వారిని బుధవారం మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఇందులో ఒక వ్యక్తి గతంలోనే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడి, మళ్లీ రెండవసారి దొరకడంతో న్యాయమూర్తి దుర్వ వెంకటేష్ జైలు శిక్ష ఖరారు చేశారు. మిగిలిన ఇద్దరు వ్యక్తులకు 4,000 రూపాయల జరిమానా విధించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాంగ్ రూట్‌లో వెళ్లడం, పత్రాలు లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన కోరారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్ల స్వాధీనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాలలో పలు హోటళ్లలో బుధవారం నాడు సివిల్ సప్లై అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వివిధ హోటల్లలో అక్రమంగా వాడుతున్న 24 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా వంట గ్యాస్ అక్రమ వినియోగంపై సివిల్ సప్లై అధికారులు దాడులు నిరంతరం కొనసాగుతాయని ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధికారులు తెలిపారు.

## పొలంలోకి దూసుకెళ్ళిన లారీ

మద్యం మత్తులో లారీ నడిపిన డ్రైవర్

మానకొండూర్: ప్రభాతవార్త :



మండలంలోని అన్నారం గ్రామంలో లారీ అదుపు తప్పి పొలంలోకి దూసు కెల్లడంతో పెను ప్రమాదం తప్పిందని బుధవారం గ్రామస్తులు తెలిపారు. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి లారీని అజాగ్రత్తగా, అతి వేగంగా డ్రైవింగ్ చేస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలను ఢీకొట్టే ప్రయత్నంలో లారీ పొలంలోకి దూసుకెళ్లి నిలిచిపోయింది. లారీ డ్రైవర్ తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు...కరీంనగర్ నుండి జమ్మికుంట వైపు వెళ్తున్న ఏటిటి 9585 నెంబర్ గల ఎలాంటి లోడు లేని లారీ అన్నారం గ్రామ శివారులో వేగంగా వెళ్తూ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాల చోదకులు లారీని గమనించి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని, లేకుంటే నలుగురు ప్రమాదం బారిన పడి మరణించే వారని తెలిపారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు లారీ క్యాబిన్ లో నుండి డ్రైవర్ను బయటకు తీశారు. లారీ డ్రైవర్ అతిగా మద్యం సేవించి ఉండడంతో స్థానికులు, వాహనచోదకులు డ్రైవర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళపై అత్యాచారం.. కేసు నమోదు

**కొడిమ్యాల ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తుర్కాశినగర్ గ్రామానికి చెందిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన షేక్ గోరేమియా అనే వ్యక్తి పలుమార్లు అత్యాచారం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కొడిమ్యాల ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## డిహెచ్ పిఎస్ 2వ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయాలి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్





**ఓదెల, ప్రభాతవార్త:** తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివేక్షత దోపిడి పీడనాల్లో నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించింది దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితుల ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కోసం కుల వివక్ష నిర్మూలన కొరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ని బలోపేతం చేయటానికి దళితులకు కేటాయించిన నిధులు దారు మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాల అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటం చేయుట కొరకు కార్యచరణ నిర్వహించిన రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 500 మంది ప్రతినిధుల తో 17 ,18 ఏప్రిల్ 2026 తేదీలలో ఆల్బుస్ ఫంక్షన్ హాల్ వరంగల్‌లో దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర రెండు వా మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తాళ్లపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

# కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి

కథలాపూర్ ప్రభాతవార్త

బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు బుధవారం కథలాపూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు చాలా రోజులుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వేగవంతంగా కొనుగోలు చేయాలని కోరుతున్నప్పటికీ. రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి. ఇప్పటివరకు మండల కేంద్రంలో కేవలం రెండు లారీల మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. రైతులు అనేక కష్టాల తో మొక్కజొన్న పంటను పండిస్తే. ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో మార్కెడ్ ద్వారా కొనుగోలు చేయవలసి ఉండగా. కొనుగోలు ఆలస్యం కావడం వల్ల రైతులు ఇతర వ్యాపారులకు. దళారులకు మొక్కజొన్న అమ్ముకున్నారని. దాదాపు 18 00 రూపాయలకు మాత్రమే మొక్కజొన్న



విక్రయించడం జరిగింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఎమ్ఎస్పీ ధర 2400 ఉండగా దాదాపు రైతు ఎకరానికి 15000 నుండి 20వేల రూపాయలు నష్టపోవడం జరిగింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని వానాకాలంలో నవంబర్ నెల నుండి డిసెంబర్ నెల వరకు. వేసవికాలంలో మార్చి నెల నుండి మే నెల వరకు. మొక్కజొన్న కొనుగోలులను మార్కెడ్ ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ఎలాంటి కటింగు లేకుండా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్ర పరిశీలనలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి. రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు. భారతీయ జనతా పార్టీ నాయకులు గాంధారి శ్రీనివాస్. ప్రసాద్. కాసోజు ప్రతాప్. మహేష్. తెడ్డుమహేష్. జీవన్ రెడ్డి. రైతులు పాల్గొన్నారు




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేడుకలో మరుపురాని మధుర జ్ఞాపకాలు ఎన్నో

కథలాపూర్ ప్రభాతవార్త



మూడు దశాబ్దాల తర్వాత కలిసి ఆనాటి అనుభూతులు మధురం. స్నేహపు మధురానుభవాలు మధురం అంటూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేడుకలో మరపురాని మధుర జ్ఞాపకాలె న్నో. కథలాపూర్ మండలం గంభీర్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1996 97 సంవత్సరంలో చదివిన. పలు గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మరపురాని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు 30 సంవత్సరాల తర్వాత కలిసిన ఈ ఆత్మీయ వేడుకలో భావోద్వేగ సన్నివేశాలు కనిపించాయి. ఆనాటి మిత్రులందరు నాటి నేటి సంగతులను పంచుకున్నారు. గాఢంగా అల్లుకున్న స్నేహ బంధాన్ని పంచుకొని సంతోషంతో ఉప్పొంగిపోయారు. తాము ఈ స్థానంలో ఉన్నామంటే చదువు చెప్పిన గురువులని చెప్పుకొచ్చారు. ఎన్నో ఏళ్ల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ చక్కటి సాయంత్రాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పులిహరి ప్రసాద్. గడీల గంగా ప్రసాద్. గోపాలరావు. నరేష్. కిష్టయ్య గౌడ్. శ్రీనివాస్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ చొప్పదండి రూరల్ నూతన కార్యవర్గం

చొప్పదండి, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల రూరల్ శాఖ కార్యవర్గాన్నిజిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం ప్రకటించారు. ఈ మేరకు మండల కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా గన్ను నరసింహారెడ్డి, గొల్ల సునంద, బద్దెనపల్లి రాజేందర్, సింగసాని కనకయ్య, ప్రధాన కార్యదర్శులుగా ఎడ్ల సురేష్, కొమ్ము రమేష్, కార్యదర్శులుగా కాగిత సాయి కృష్ణ, ఐద మారుతి, కొత్తూరి భూమయ్య, కళ్లెం లత కోశాధికారిగా కనకం మమత తోపాటు 34 మంది మండల కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## పోషణ్ పక్వాడ లో అభివృద్ధి మైలురాళ్ళు పై అవగాహన

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని రైతు వేదికయందు సర్పంచ్ మకిలి దాసు అధ్యక్షతన, సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం నిరహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ మమత మాట్లాడుతూ2018 లో కేంద్ర ప్రభుత్వం లాంచ్ చేసిన ఈ పోషణ పక్వాడ ప్రోగ్రాం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లల అభివృద్ధి మైలురాళ్ళని, వి హెచ్ ఎస్ ఎన్ డి లో పిల్లలు బరువులు ఎత్తులు చూసి లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ గురించి తెలపడం జరిగిందన్నారు. మొదటి 1,000 రోజులు పిల్లల ఆరోగ్యం, మెదడు ఎదుగుదలకు చాలా కీలకమనిషి, పోషకాహార అలవాట్లలో మార్పు తీసుకురావడానికి సమతుల్య ఆహారంవివిధ రకాల పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడం, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, మాంసం, గింజలు చేర్చడం జరుగుతుందని అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ మకిలి దాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వంతో పని చేయించుకోవడం మన భాద్యతన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏంఆర్ఓ మునీందర్ , ఆర్ఐ ప్రవీణ్, వార్డు మెంబర్స్ , ఐ కే పి సి సి శ్రీనివాస్, విఓఏ భార్గవి గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, సూపర్వైజర్స్ షైనీమాథ్యూ ,భాగ్యలక్ష్మి ్మ, అంగన్వాడీ టీచర్స్ ధన లక్ష్మి, శారద ,నర్మద, స్వప్న, గీతారాణి, సర్పంచ్ సంజన శ్రీనివాస్ ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మి ్మ, అంగన్వాడీలు అనుమల్ల, విజయలక్ష్మి ్మ, ఇట్టె రేఖ తదితరులు పాల్గొన్నారు.

## వంశవృద్ధి అనుగ్రహించేది గయాక్షేత్రం

**బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

కోరుట్ల, ప్రభాతవార్త :

మనిషి జీవితంలో వంశాభివృద్ధి అనేది కేవలం కుటుంబ పరంపర కొనసాగింపే కాదు, పితృఋణం తీర్చుకునే పవిత్ర బాధ్యత కూడా. ఈ వంశవృద్ధి దైవానుగ్రహంతోనే సాధ్యమవుతుందని, ఆ దైవ కృపను ప్రసాదించే మహిమాన్విత స్థలం గయాక్షేత్రమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ హృదయాన్ని తాకేలా వివరించారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో బుధవారం నిర్వహించిన 'శ్రీ వరాహ మహాపురాణ సప్తాహం' మూడవ రోజు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంతో ఎంతో భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ప్రారంభంలో సమితి పక్షాన నిర్వాహకులు పిన్నంశెట్టి భానుమూర్తి, భోగ శ్రీధర్ దంపతులు గురువందనం చేసి కార్యక్రమానికి ఆధ్యాత్మిక శోభను చేకూర్చారు. ప్రవచనంలో భాగంగా మహేశ్వరశర్మ గయాక్షేత్ర మహిమను వివరిస్తూ, అక్కడ పితృదేవతలకు పిండప్రదానం చేయడం, అన్నదానం నిర్వహించడం వంటి సేవలు చేస్తే పితృదేవతల ఆశీస్సులు లభించి వంశాభివృద్ధి కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా, మనం బతికున్నంత కాలం తల్లిదండ్రుల పట్ల గౌరవం, విధేయత చూపడం ద్వారానే నిజమైన పుణ్యం సిద్ధిస్తుందని భావోద్వేగంగా పేర్కొన్నారు."నేను, నాది, నా వల్లే" అనే అహంకారం మనిషిని జీవితంలో వెనక్కి నెట్టే ప్రధాన కారణమని, ఈ అహంకారాన్ని జయించినవారే జీవితంలో నిజమైన విజయాలను అందుకుంటారని పురాణాలు చెప్పే గొప్ప సత్యాన్ని మహేశ్వరశర్మ గారు ఎంతో హృదయస్పర్శిగా వివరించారు. ఆయన మాటలు అక్కడికి హాజరైన ప్రతి ఒక్కరి మనసును కదిలించాయి. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, పురాణ కమిటీ కన్వీనర్ ఎలిమీ బుచ్చన్న, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ పడిగెల పవన్, నిర్వాహ కులు వొటారి చిన్నరాజన్న, దొంతుల సుందర వరదరాజన్, రుద్ర సుధాకర్, శక్కరి వెంకటేశ్వర్, గుండేటి బృగుమహర్షి, కొత్త గణేష్, కట్టెకోల జనార్ధన్, మాడిశెట్టి రవీందర్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, చౌడారపు శ్రీనివాస్, శక్కరి వెంకటేష్, ఎనగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## గురుదక్షిణగా శిష్యుల ఆర్థిక సహాయం అందజేత

చొప్పదండి, ప్రభాతవార్త:

పట్టణంలోని శారద విద్యాలయంలో 2006 నుండి 14 వరకు ఉపాధ్యాయునిగా పనిచేసిన సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువుకు గురుదక్షి ణగా పూర్వ విద్యార్థులు 2లక్షల 10వేల రూపాయలను బుధవారం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూమాజీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదు, విలువలు నేర్పిన మహానుభావుడు హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తీరని లోటని, లోకాన్ని విడిచిపోయిన ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతామని, ఆయనచేసి బోధనలు ఎప్పటికీ మా జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు జగన్మోహన్, రత్నాకర్, మల్లేశం, స్వప్న లు అభినందించారు.



# నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

-కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్‌లో అరైవ్ ..అలైవ్ బైక్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**
వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షి తంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, బుధవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి అరైవ్ అలైవ్ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డీసీపీ ఏ. భాస్కర్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్యలతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే తీరని ప్రమాదమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రహదారులపై లైట్లు ఏర్పాటు చేయడం, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు మార్పులు చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించనున్నట్లు తెలిపారు. వాహనం నడిపే సమయంలో అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, డ్రైవింగ్ చేసేటప్పుడు పూర్తి ఏకాగ్రత అవసరమని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి



వాహనానికి సంబంధించి ఖచ్చితమైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీలలో ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లయితే వారి లైసెన్స్‌లను తక్షణమే సస్పెండ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయసు నిండని మైనర్లు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అతివేగం ప్రాణాంతకమని పేర్కొంటూ, రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని మరియు రవాణా వాహనాలు నిర్ణీత లోడ్ మాత్రమే రవాణా చేయాలని ఆదేశించారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు బ్రీత్ ఎనలైజర్స్, స్పీడ్ గన్స్ వంటి సాంకేతిక పరికరాలను సమకూర్చుతున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు, జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు ఎండ తీవ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15, ప్రభాతవార్త:**



జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో పని చేసె కూలీలు పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని ఎల్లారం గ్రామ పంచాయతి పరిదిలోని కంచర్ గూడా గ్రామములో చేపట్టిన ఉపాది హామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. పని ప్రదేశంలో పనిచేస్తున్న ఉపాది హామీ కూలీలకు అంబలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాది హామీ పథకంలో పని చేసే కూలీలు ఎండ తీవ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా వేడి గాలులు చెవులలో రాకుండా తలకు రుమాలు చుట్టుకోవాలన్నారు. పని ప్రదేశంలో త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనిని త్వరగా పూర్తీ చేసి ఇంటికి చేరుకోవలన్నారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల సమయములో బయటకు వెళ్ళకూడదన్నారు. వేడి గాలుల పట్ల రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఈజిఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్‌బుక్‌తో మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 15, ప్రభాతవార్త;**
రాబోయే ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రభుత్వ సేవలు సకాలంలో, సులభంగా అందేలా చూడటమే లక్ష్యంగా పట్టాదార్ పాస్‌బుక్‌లకు మొబైల్ నంబర్ల అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు ఏప్రిల్ 20, 2026 తుది గడువుగా నిర్ణయించామని, జిల్లాలోని రైతులందరూ ఆలోగా తమ వివరాలు నవీకరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా రైతుల పట్టాదార్ పాస్‌బుక్‌లను ప్రస్తుత మొబైల్ నంబర్లతో అనుసంధానించే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రభుత్వం తీసుకురానుందని, ఆ యాప్ వినియోగంతో పాటు రైతుబంధు, పంటల బీమా, విత్తనాలు, ఎరువుల రాయితీ, కనీస మద్దతు ధర చెల్లింపులు వంటి అన్ని సేవలు పొందేందుకు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. గత సీజన్లలో చాలామంది రైతులకు పాత ఫోన్ నంబర్లు ఉండడం, కొందరి నంబర్లు తప్పుగా నమోదు కావడం వల్ల ప్రభుత్వ సందేశాలు, ఓటీపీలు అందక ఇబ్బందులు పడ్డారని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ ప్రక్రియలో భాగంగా రైతులందరూ తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ)ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. రైతులు పట్టాదార్



పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు ప్రస్తుతం వాడుతున్న మొబైల్ ఫోన్‌ను వెంట తీసుకువెళ్లాలి. ఏఈఓలు రైతుల సమక్షంలోనే ఆన్‌లైన్ పోర్టల్‌లో మొబైల్ నంబర్ నమోదు చేస్తారు. వెంటనే రైతు ఫోన్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడంతో ధృవీకరణ ప్రక్రియ పూర్తవుతుంది. ఒకవేళ గతంలో తప్పుగా నమోదైన నంబర్లు ఉంటే సవరించుకోవడానికి ఇదే సరైన అవకాశమని తెలిపారు. ఇప్పటివరకు రైతు రిజిస్ట్రీలో పేరు నమోదు చేసుకోని రైతులు, కొత్తగా పట్టాదార్ పాస్‌బుక్ పొందిన వారు, కౌలు రైతులు కూడా వెంటనే ఏఈఓను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 100 శాతం అప్‌డేషన్ పూర్తయ్యేలా చూడాలని, రోజువారీ పురోగతి నివేదికను తన కార్యాలయానికి పంపాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏప్రిల్ 20లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోకపోతే ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వ సేవలు పొందడంలో జాప్యం జరిగే అవకాశం ఉందని, కాబట్టి రైతులందరూ వెంటనే స్పందించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా జడ్జికు ఘన వీడ్కోలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా జడ్జి టి. శ్రీనివాస్ రావు వరంగల్ ప్రాంతానికి పదోన్నతి పై బదిలీ అవుతున్న సందర్భంగా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి, దేవుని వాక్యముతో కూడిన ఫోటో ఫ్రేమ్‌ను కానుకగా అందజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జడ్జ్ శ్రీనివాస్‌రావు తమ పదవీకాలంలో న్యాయం,



నిష్పక్షపాతతతో సేవలందించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. జిల్లా అధ్యక్షులు ఎం. మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. డిలైట్ నతనియేల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె. దాస్, జాయింట్ సెక్రటరీ జె. ప్రహర్షి, ట్రెజరర్ ,ఈ. థామస్ బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎ. రవి వర్మ, టి. ప్రభాకర్, ఎన్. ఎఫ్రాయిమ్, పి. శాంతి రాజు, దేవవర కుమార్, సలహాదారులు ఎస్. ఐజయ్య, మేషక్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లోని యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే కేసీఆర్ కప్

వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త:



గ్రామాల్లోని యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే గ్రామాల్లో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం జరిగిందని వేములవానియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. బుధవారం రుద్రంగి మండలంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు వేములవాని యోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావును బీఆర్ఎస్ నాయకులతో కలిసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రుద్రంగి రాయల్స్ రుద్రంగి1 50 వేల రూపాయలు, రన్నరప్ రుద్రంగి రెబల్స్ మానాలకు 20వేల రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది సిరిస్ దయ్యాల రాజుకు 3వేలు, బెస్టు బౌలర్ దయ్యాల రాజుకు 1000, బెస్టు బ్యాట్స్మెన్ తిరుపతికి 1000 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించడం జరిగిందని, పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా యువతనుభాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో కేసీఆర్ కప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలోనే కేసీఆర్ గ్రామంలో క్రీడా ప్రాంగణాలుఏర్పాటు చేసి క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ అందించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో గెలిచిన విన్నర్, రన్నరప్ జట్లకు జిల్లా కేంద్రంలో అవకాశం ఉంటుందని, అక్కడ విజయం సాధిస్తే 2లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గ జట్లు జిల్లా కేంద్రంలో విజయం సాధిస్తే స్వంతంగా 1లక్ష రూపాయల బహుమతి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్‌డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, బీఆర్ఎస్ నాయకులు దయ్యాల కమలాకర్, మంచె రాజేశం, కంటే రెడ్డి, గంటే ప్రశాంత్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

చందుర్తి ప్రభాతవార్త:



విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సర్పంచ్ బొజ్జ మల్లేశం అన్నారు. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం గ్రామం నుండి వివిధ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం లో చదివి ఇటీవల ప్రభుత్వం వెలువరించిన ఫలితాల్లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థులను సర్పంచ్ బొజ్జ మల్లేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. మంచి ఫలితాలు సాదించిన విద్యార్తు బొజ్జ మమత (466/470) కటుకూరి ప్రణవ్ తేజ్ (465/470)ను అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, నాతి రాజవ్వ, యువకులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లిలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక సమావేశం

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండల అభివృద్ధిపై దిశా నిర్దేశం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కూనారం రోడ్డులోని ఆర్కె గార్డెన్స్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో పాటు అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కీచులాటపల్లి గ్రామ పంచాయతీలో జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఎన్‌సిడి ఔట్ రిచ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి పర్యవేక్షణలో గ్రామస్తులకు రక్తపీడన, మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండ తిరుపతి, గ్రామ పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగపుత్ర బేస్తా సంఘ భవనంలో ఉచిత వైద్య శిబిరం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని గంగపుత్ర బేస్తా సంఘ భవనంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక – ప్రగతి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ లత 23వ, 24వ వార్డుల ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి 23వ వార్డు కౌన్సిలర్ కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్, 24వ వార్డు కౌన్సిలర్ పూదారి జ్యోతి సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈక్యాంప్‌లో రక్తపోటు (బీపీ) రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అచ్యుత్ రావు, ఏ ఎన్ ఎం జ్యోత్స్న, ఆశా కార్యకర్త కవిత, సుజాత, ఆర్పి శారదా తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో టీబీ పరీక్షలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు వనజ ఆధ్వర్యంలో టిబి క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా డిజిటల్ మొబైల్ ఎక్స్మిషన్ సహాయం తో 78 మందికి పరీక్షలు నిర్వహించారు. దగ్గు జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవడం వంటి టీబీ అనుమానిత లక్షణాలు కలిగిన రోగులను తేమడ పరీక్షలు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎస్ టి ఎస్ ఆంజనేయులు, రేడియోగ్రఫరూ వికాస్, డిపిఎం హరీష్, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించి రైతులతో మాట్లాడిన జువ్వాడి కృష్ణ రావు. కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చెయ్యాలని, రైతులకు ఇబ్బంది కలుగకుండా ఇంక కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, జొకిన మక్కలసంచులు లోడింగ్ త్వరగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మిడాల పల్లిలో చోరీ.

**వీణవంక, ప్రభాత వార్త:** వీణ వంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన పెంట కొమురమ్మ అనే వృద్ధురాలు ఇంట్లో మంగళ వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి 25 వేల విలువగల బంగారు ఆభరణాలు అపహరించుకపోగా ,బాధితురాలి ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి బుధవారం తెలిపారు.

## మార్గం గంగాధర్ సేవలు మరువలేనివి యం ఎల్ ఏ సంజయ్ కుమార్

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



విద్యా సేవలలో అపారమైన కృషి చేసి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మార్గం గంగాధర్ ఉద్యోగ విరమణ మహోత్సవం బుదవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన,కోరుట్ల ఎమ్మెల్యే డా,సంజయ్ జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము మాట్లాడుతూ, మార్గం గంగాధర్ ఉపాధ్యాయ జీవితంలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి సేవలు విద్యా రంగంలో మరువలేనివిగా నిలిచి పోతాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన గంగాధర్ అనేకమందికి ప్రేరణగా నిలిచారని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా వారి సేవలు ఆగిపోకూడదని, దేశం, సమాజానికి మరింత సేవ చేయాలని, ముఖ్యంగా జాతీయవాద ఉపాధ్యాయ సంఘమైన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ద్వారా విద్యా రంగానికి తమ అనుభవాన్ని అందించాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర జేపీసీ ప్రధాన కార్యదర్శి వోడ్నాల రాజశేఖర్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో లోక వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి జి యు యస్ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు బోయినపల్లి ప్రసాద్ రావు, కె,రాజేశం,యు. టి. ఎఫ్ శ్యామ్ సుందర్,టి పి ఆర్ టి యు నర్సింగ్ రావు, విజయ భాస్కర్,మండల విద్యాధికారులు కనకతార,బండారి మధు, ప్రధానోపాధ్యాయులు మేకల చంద్ర శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,భూక్యా మోహన్,గ్రామ సర్పంచ్ కట లక్ష్మి శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అడపా రాజు,ఉప సర్పంచ్ ఏపూరి రచన రాజ్ కుమార్,మాజీ ఎంపిటిసి నోముల గంగాధర్,దగ్గుల గంగా ప్రసాద్ లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖుతుబీద్దీన్ పాషా,అజీమ్ కుటుంబాలకు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శ.

**మెట్పల్లి అర్బన్, ప్రభాత వార్త :**



ఖుతుబుద్దీన్ పాషా,అజీమ్ కుటుంబాలకు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు , జిల్లా ఐ జే యు అధ్యక్షుల పరామర్శ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సంతాపం వ్యక్తం చేశారు.గత ఐదు రోజులు క్రితం వారి తల్లి మరణించగా బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని సుజిత్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, వెంకట గిరి, కల్లెడ గంగాధర్, సావుడాల సంజీవ్, బైండ్ల శ్రీకాంత్, సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు. ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు జిల్లా ఐ జేయు అధ్యకుడి పరామ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ఐ జేయు అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ జేయు జనరల్ సెక్రెటరీ సంపూర్ణ చారి, క్యాషియర్ వేణు గోపాల్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, కార్యవర్గ సభ్యులు మహేందర్, సభ్యులు గణేష్, 20 వార్డు కౌన్సిలర్ మసూల ప్రవీణ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## మెట్‌పల్లి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ బీజేపీ అధ్యక్షులు బొడ్ల రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనుప్ రావు, పూదారి అరుణ లు పాల్గొన్నారు. వీరితో పాటు పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ , పట్టణ కౌన్సిలర్లు కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ కార్మికులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బీజేపీ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను భారత ప్రజలు ఎప్పటికీ మరచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు ధర్మపురి స్వరూప వేణు, అరిగేలా అనూష రాకేష్, అరిసె వన్జజమురళి, కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్, బొడ్ల వసుధనాగేష్ అలాగే ప్రధాన కార్యదర్శి సుంకేటి విజయ్, గుంటుక సదాశివం, తోకల సత్యనారాయణ, శ్రీనివాస్, అశోక్, మద్దెల లావణ్య, సోమిరెడ్డి సునీత, లోలపూ అనిల్, తాల్లోజి భాస్కర్, మదస్తు శ్రీనివాస్ తదితర బీజేపీ నాయకులు హాజరయ్యారు.

## మక్క కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తుకం మరిచారు

### మాజీ పిఎసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి



**మల్లాపూర్ ప్రభాతవార్త** మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తుకం మరిచారని మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చిట్టాపూర్ నేరెళ్ల మోహన్ రెడ్డి జిల్లా మార్క్ ఫెడ్ ఎండికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ మండలంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారని రైతులు గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్న వారిని పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు.మార్క్ ఫెడ్ ఎండి కి మక్కల తూకం వెంటనే ప్రారంభించాలని వినతి పత్రం అందడే అందజేయడంతో సానుకూలంగా స్పందించరనీ గురువారం రోజున మార్కెట్ లో తూకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దాదాపు నెల రోజులుగా మక్కలు కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందుల గురయ్యారని, రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం దృష్టి సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మోహన్ రెడ్డి. సురుకంటి అంజిరెడ్డి .రోడ్డ మహేష్ యాదవ్.మోహన్ రెడ్డి.హనుమాన్లు.లింగంపల్లి వంశీ.సంజీవరెడ్డి.గంగారెడ్డి. లింగంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు

**స్లిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

:ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి గారి ఆదేశాల మేరకు పోలీస్,రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు .ఈసందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వీయక్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచన్నారు . రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో మనం చేసే చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారిని కుటుంబాలని రోడ్డుపై పడతాయని తెలిపారు . ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయారక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని సూచించారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం



జరుగుతుందని తెలిపారు.ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షి ంచవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ రక్షి త ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ట్రాఫిక్ ఆర్ఐ సురేష్, ఎస్ ఐ శ్రీకాంత్ ,ఆర్ఎస్ఐ శ్రీనివాస్ , ఆర్టిఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్ , ఏ ఎంవిఐ పృథ్వీధర్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## కోళ్లమద్దిలో జల్ మహోత్సవ్



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

హర్ ఘర్ జల్ ప్రభుత్వ పథకంలో భాగంగా గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆర్డబ్ల్యూఎస్ డిఈ పావని చేతుల మీదుగా బుధవారము గ్రామ సర్పంచ్ ఎడబోయిన దిలీప్ కుమార్ కు సర్టిఫికెట్ మరియు అవార్డును అందజేశారు. గ్రామంలో నూరు శాతం సురక్షి తమైన నల్ల నీరు అందించడం ద్వారానే ఇది సాధ్యమైనట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. పథకం కింద కోళ్లమద్ది గ్రామాన్ని ఎంపిక చేసినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేష్ లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు .ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బైపిసి లో 440 కి కీర్తనకు 436 , మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో 470కి మమత 466, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో మమత 466 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో 500 కి శృతికి490 , వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షి త 486 మర్రిపల్లి కేజీబీవీలో శ్యామల ఎంపీసీలో1000 కి 984 మార్కులు



సాధించిన విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంటలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ పరిశీలన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట మండల కేంద్రములో గత రెండు రోజుల నుండి జరుగుతున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బుధవారం పరిశీలించారు.గాలిపల్లిఇల్లంతకుంట గ్రామాల మధ్య జరుగుతున్న ఆటను తిలకించారు. ఈ కార్యక్రమంలోజడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,సెస్ డైరెక్టర్ మళ్లుగారి రవిందర్ రెడ్డి,వెంకట నర్సింహా రెడ్డి,సాధుల్, రమేష్,చందన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14 నుండి నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పి మహేష్ బిగితే తెలిపారు . జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారంఅగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను జిల్లా ఎస్పి అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈవారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్



గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు,పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ, అగ్ని ప్రమాదాలు తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, మంటలు ఆర్పడం, భవనాల నుంచి ఎలా బయటికి రావడం, పొగ నిండిన గదుల్లో నుంచి బయట పడడంపై తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, సురేష్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు

## కేసీఆర్ కప్ ఫైనల్ విజేత

**పోతుగల్ జట్టుముస్తాబాద్ ప్రభాతవార్త:**



మండల కేంద్రము లో బుధవారం జరిగినా కెసిఆర్ కప్ ఫైనల్ లో ముస్తాబాద్ వర్సెస్ పోతుగల్ జట్లు తలపడగ ముస్తాబాద్ జట్టుపై పోత్గల్ జట్టు 34 పరుగుల తేడాతో విజయం సాధించింది.విన్నర్ జట్టుకు ప్రైజ్ మనీ 50 వేల రూపాయలను,రన్నర్ జట్టుకు కు 20వేల రూపాయలను అందించారు.మ్యాన్ఆఫ్ ద మ్యాచ్ అది శేఖర్,మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దాని నవీన్ లకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోటఅగయ్యా చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు,పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, కుంబాల మల్లారెడ్డి,భరత్ సంతోష్ రావు,కొండ శ్రీను,నందు,చిగురు నరేష్,రేసు రఘు,మెంగని మనోహర్,శ్రీను,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని పెద్ద లింగాపూర్ లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్,సభ్యులు బాలయ్య బుధవారం ఉపాధి హామీ కూలీలకు తువ్వాలలు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు.ఎండ తీవ్రత నుండి కాపాడుకోవడానికి అందజేయడం జరిగిందన్నారు.అనంతరం మాట్లాడుతూ పని ప్రదేశములో కూలీలకు చలువ పందిళ్ళు, చల్లని తాగు నీటి సదుపాయం కల్పించాలని సూచించారు.

## అగ్నిమాపక వారోత్సవాలలో ఫైర్ సిబ్బంది విన్యాసాలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌరస్తా లో అగ్నిమాపక వారోత్సవా లో భాగంగా బుధవారం ఫైర్ సిబ్బంది నీటితో విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు నివారణకు పలు సూచనలను తెలిపారు. ఈనెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101 సమాచారం అందించాలని తెలిపారు.

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**గంభీరావుపేట , ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట మండల కేంద్రంలో 202627 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి ఆన్లైన్ సర్వీస్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు బుధవారము దోస్త్ నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్ర క్రియ కొనసాగుతుందని వెల్లడించారు. విద్యార్థులు రూ. 200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడు దశల్లో సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలలో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు మూడవ విడత మే 31 నుంచి, జూన్ 16 వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలని, జూన్ 20న సీట్ల కేటాయింపు జరుగుతుందని వివరించారు. స్థానిక కళాశాలలో బిఎ120 సీట్లు, ఫిజికల్ సైన్స్ 60 సీట్లు, లైఫ్ సైన్స్60 సీట్లు, బీకాం సీఏ 120 సీట్లు, బి.ఎఫ్.ఎస్. ఐ.60 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఉన్నాయని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ కొరకు ఆధార్ లింకు తో ఉన్న ఫోన్ నెంబర్. ఎస్ఎస్సి మెమో జిరాక్స్, ఇంటర్మీడియట్ మెమో జిరాక్స్, ఆధార ధ్రువీకరణ పత్రం ఒరిజినల్, కుల ధ్రువీకరణ పత్రం , ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ రెండు ఫోటోలుతదితర సర్టిఫికెట్లతో విహెచ్ఎల్సి ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఉద్యోగ అవకాశాలతో పాటు అన్ని వసతులతో అపార అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేస్తున్న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా కోరారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశిష్ట ఫలితాలు సాధించాయి.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్. లతతో కలిసి అభినందించి ప్రశంసించారు.వారి కృషి మరియు పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో కేజీబీవీ రాయికల్‌కు చెందిన శృతి1000 మార్కులకు 988 మార్కులు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో కే. కార్తీ500 మార్కులకు 492 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు జిల్లాకు గర్వకారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకమరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన



ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ఫలితాలు గత సంవత్సరాలతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయని తెలిపారు.జగిత్యాల జిల్లాలోని మొత్తం 12 కేజీబీవీలలో ప్రథమ సంవత్సరంలో 89.52 శాతం ఉత్తీర్ణత నమోదైంది.ద్వితీయ సంవత్సరంలో 92.72 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థినులను సత్కరించారు.అందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము, సంబంధిత కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**రాయికల్ ప్రభాతవార్త:**



బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు.నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రవేణిగూడెంలో ఘనంగా పోషణ్ పఖ్వాడా వేడుకలు

**బీర్ పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల పరిధిలోని చిత్రవేణిగూడెం గ్రామపంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పఖ్వాడా (పోషణ పక్షం) వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా, అంగన్‌వాడీ సూపర్వైజర్ శైలజ పర్యవేక్షణలో చిన్నారుల పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరు నెలల వయసు గల చిన్నారులకు చిరుధాన్యాలతో తయారు చేసిన జావను, అలాగే 3 నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలకు బాలామృతంతో కూడిన పోషకాహారాన్ని తినిపించారు. చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి, ఉప సర్పంచ్ కుడిమేత గంగారం, గ్రామపంచాయతీ సెక్రటరీ లెవెన్ కుమార్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ప్రకాష్ పాల్గొని పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు ఆత్రం సీత, హన్మక్క, ఆశా వర్కర్ సంగీత, వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరాదరిస్తున్న కూతురుపై తండ్రి ఫిర్యాదు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** తన కూతురు మాధవి జగిత్యాల



జంబిగద్దె వద్ద ఉన్న కోట్ల విలువైన తన ఆస్తిని గిఫ్ట్ డీడ్ చేయించుకొని పోషించడం లేదంటూ అట్టి రిజిస్ట్రేషన్ రద్దు చేసి తన పేరిట మార్పించాలని రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లింగారావు(80)అనే వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి జగిత్యాల ఆర్డీవో కార్యాల యం అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట వసంతకు ఫిర్యాదు చేశారు. సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆయన విలేకరులకు తన గోడు వినిపిం చారు.తనకు సంబందించిన ఆస్తి గిఫ్ట్ డీడ్ చేయించుకొని ప్రతి నెల పోషణ, వైద్యఖర్చులు ఇవ్వకపోవడంతో వృద్ధులమైన తల్లిదండ్రులము పలు ఆర్థిక, శారీరక ఇబ్బందులు పడు తు న్నామని అట్టి గిఫ్ట్ డీడ్ రద్దు చేసి తిరిగి నా పేరిట మార్పించి తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయం లో కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేస్తు న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయ వాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు ఎం. డి. యాకూబ్, ప్రకాష్, విజయ్ పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**



జగిత్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ బుధవారం హైదరాబాద్‌లో వరుస భేటీలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు రాజకీయ పరిణామాలు, అభివృద్ధి పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.జగిత్యాలలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఇదే క్రమంలో త్వరలోనే తాను జగిత్యాల నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు సీఎం వెల్లడించారు.అంతకుముందు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవితో ఎమ్మెల్యే భేటీ అయ్యారు.జగిత్యాల మున్సిపాలిటీకి సంబంధించి యుఐడిఎఫ్ నిధుల విడుదల, అందులో జరుగుతున్న జాప్యం, సిబ్బంది కొరతపై చర్చా నివేదికను అందజేశారు.దీనిపై ఆమె స్పందిస్తూ, సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీకి జగిత్యాల ప్రజల పక్షాన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జగిత్యాల వార్త



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

### -జిల్లా విద్యాధికారి కె .రాము

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**




విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము అన్నారు. బుధవారం పట్టణములోని ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ జగిత్యాల పాఠశాల వార్షికోత్సవానికి విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అద్భుతాలు సాధిస్తున్నారని అభినందించారు స్థానిక వార్డ్ కౌన్సిలర్ అరవ లక్ష్మి . చైర్మన్ లలిత, ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్ ఉపాధ్యాయ సంఘ నాయకుడు బోన గిరి దేవయ్య ఉపాధ్యాయులు జయశ్రీ. రజిత. రజాక్ ఉమారాణి జుబేర్ రాజేందర్ కరుణాకర్. కమలాకర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంతియాజ్. కుమార్. రాధిక సత్యనారాయణ సందీప్ అనిత దీపిక గంగామని. ఉపాధ్యాయ విద్యార్థి బృందం పాల్గొన్నారు.. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా బుధవారం తెలంగాణ ఫైర్



డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ ప్రజలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు బస్ స్టాండ్ ప్రాంతాలు ఇతర ప్రజా రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ పాంప్లెట్లు, బ్రోచర్లు పంపిణి చేశారు.ఈ సం దర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అగ్ని ప్రమాదాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలు, ఫైర్ ఎక్విప్మెంట్ వినియోగం, ఎమర్జెన్సీ నంబర్ల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద సుమారు 400 మంది ప్రజలు, టవర్ సర్కిల్ వద్ద సుమారు 200 మంది ప్రజలు ఈ కార్యక్రమాన్ని వీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఈ మాక్ డ్రిల్స్‌లో సంబంధిత బస్ స్టాండ్‌ల డిపో మేనేజర్ తో పాటు జిల్లా అగ్నిమాపక అధికారి వై. సైదులు, జగిత్యాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ. కృష్ణకాంత్,సిబ్బంది ఎల్ఎల్ఎఫ్ కె. రవీందర్, జి. మధు, ఎఫ్ఎఫ్టిలు ఎ.మల్లేశం, బి. ప్రణయ్ కుమార్, బి. వెంకటేశ్వర్లు, ఎఫ్ఎఫ్ లు ఎం.కార్తీక్,ఎం. రాజేందర్, హెచ్ జి జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల



జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బు తిమ్మాయ్యపల్లి గ్రామానికి చెందిన ధ్యాగెటి మల్లేశం తీవ్ర అనా రోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మల్లేశం కుటుంబాన్ని పరామర్శించిన ఏలేటి కమలాకర్ రెడ్డి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురకంటి ముత్యం రెడ్డి, పుండ్ర మధు, గండి హరికృష్ణ, గడ్డం గంగయ్య, శ్రీనివాస్, నరేష్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

- సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే రైతులు వాడాలి
- విత్తన నాణ్యతే ప్రామాణికంగా తీసుకోవాలి
- విత్తనాల కొనుగోలులో రైతుల అప్రమత్తంగా వ్యవహరించాలి
- తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి
- పభుత్వ విత్తనాల విక్రయానికి ప్రత్యేక కృషి చేస్తాం
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

జిల్లాలో రాబోయే వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన



కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని దీంతోపాటు నాణ్యమైన విత్తనాలను తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు.వానా కాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే అంశంపై బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతో చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ రంగపేట నుంచి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును చైర్మన్ అన్వేష్ రెడ్డి వివరించారు. మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన పే ర్కొన్నారు. ప్రైవేట్ కం



పెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుం దని అన్వేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సంస్థ పని చేస్తుందన్నారు. ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడిం చారు. ప్రస్తుతం మార్కెట్లో డిమా ండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 జేజీఎల్ 27356 రకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దొడ్డు రకాల విషయానికి వస్తే కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.డీలర్లు ఎట్టి పరిస్థితులలో సంస్థ విత్తనాలు అమ్మాల్సి ఉందేనని సూచించారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తమ తమ దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాటిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ రైతులకు విక్రయించాలని సూచించారు.జిల్లాలో వరి సాగు విస్తీర్ణంసుమారు 2.8 లక్షల ఎకరాలు వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. సుమారు 60వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని పేర్కొన్నారు. కనీసం 25 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సంస్థ ద్వారా సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.స్వశక్తి మహిళా సంఘాలు వ్యవసాయ అది కారులు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ముందుకు వెళ్తామ న్నారు. ప్రభుత్వ విత్తనాల విక్రయం పై విస్తృతంగా గ్రామ గ్రామానా మార్కెటింగ్ నిర్వహించి పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా రైతులను అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విత్తనాలను రైతులు కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.జి ఈ సమావేశంలో ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్, కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సబిత, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన అధికారులు శ్రీకాంత్, మోనిక, డీలర్లు, ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలో చేరిన బండమీది అంజయ్య

తిమ్మాపూర్,ప్రభాత వార్త :



ఏప్రిల్ 15తెలంగాణ జాగృతిలో చేరిన కాంగ్రెస్ నాయకులు బండమీది అంజయ్య పటేల్. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బండమీది అంజయ్య పటేల్ బుధవారం హైదరా బాదులోని తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలోఅధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమ క్షంలో చేరగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా కవిత మాట్లాడుతూ.. ఈ నెల 25వ తారీకున తెలంగాణ జాగృతి ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తు న్నందున మానకొండూరు నియోజక వర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తరలి రావాలని కోరినట్లు తెలిపారు. అనంతరం బండమీద మాట్లాడు తూ.. కవితక్కమీద గౌరవం,అభిమానంతో తెలంగాణ జాగృతిలో చేరడం జరిగింది. భవిష్యత్తులో పార్టీ కొరకు, ప్రజల సమస్యలపై నాయకులతో కలిసి పోరాడు తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, మానకొండూరు నియోజకవర్గం బాధ్యులు బొడిగె పరిసరాం గౌడ్, తిరుపతి,రాజేశం,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

-మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి

-మండల బిజెపి నూతన కార్యవర్గం నియామకం

మానకొండూర్,ప్రభాతవార్త :



మానకొండూరు మండలం బీజేపీ పార్టీ నూతన కార్యవర్గం నియమిం చినట్లు బుధవారం మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మానకొండూర్ మండల కార్యవర్గాన్ని నియమించడం జరిగిం దన్నారు. బిజెపి మానకొండూరు మండల ఉపాధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, ఎదులాపురం అశ్విన్ తేజ, మీన రమణయ్య, పోచంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు శీలం కుమార్, భాషాబోయిన ప్రదీప్, కార్యదర్శులు మార్క సుమతి,కోల శ్రీనివాస్, రావుల తిరుపతి, బొంపల్లి రమేష్, కోశాధికారి దొల్ల సతీష్, కార్యవర్గ సభ్యులుగా 34 మందిని నియమిం చినట్లు తెలిపారు. అలాగే యువ మోర్చా మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అడవ రవి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు అంబటి స్వామి, మహిళా మోర్చా మండల అధ్యక్షుడు ఆవుదరి విజయ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కందిరాజు రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియామకైనా మండల కార్యవర్గ సభ్యులు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేయా లని పిలు పునిచ్చారు.

కరీంనగర్ వార్త

## కాకతీయ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్ కట్టరంపూర్ లోనికాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ కిండర్‌గార్టెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 40వ డివిజన్ కార్పొరేటర్ నలువాల పుష్పలత రవీందర్,37వ డివిజన్ కార్పొరేటర్ కొదూరి ఏపిపి చంద్ర,36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్,రిషి స్కూల్స్ చైర్మన్ కామారపు చెన్నప్ప హాజరయ్యారు.అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాల్య విద్య ప్రాముఖ్యతను వివరించారు.చిన్నారుల విద్యా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు.ప్రిన్సిపల్ అర్చన విద్యార్థు లను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలియ జేశారు.చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టు కున్నారు.అనంతరం గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హోంగార్డ్‌గా 33 ఏళ్ల సుదీర్ఘ సేవలు

-ఘనంగా వీడ్కోలు పలికిన సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి, మూడు దశాబ్దాలకు పైగా నిస్వార్థంగా సేవలందించిన మండ శ్రీధర్ పదవీ విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, శ్రీధర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన మండ శ్రీధర్, తన 33 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన శ్రీధర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షి ంచారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో శ్రీధర్‌కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన శ్రీధర్‌ను పలు వురు అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) ప్రతా ప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారులు, హోం గార్డులు పాల్గొన్నారు.

# సన్నవడ్ల.. 500రూపాయల బోనస్‌పై కన్నేసిన.. బార్డర్ ఆంధ్ర రైతులు...

రాష్ట్ర ప్రభుత్వానికి పొంచి ఉన్న ముప్పు.. ?

**జమ్మికుంట హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న రెండు సంవత్స రాలుగా అనేక విధాలగా పొర్లుతూ, పొర్లుతూ రైతాంగానికి మేలు చేకూర్చడానికి సన్న వరిధాన్యం పండించిన రైతాంగానికి క్వింటాకు అదనంగా 500రూపాయల బోనస్ గత సంవత్సరం వెనుక, ముందు ఇస్తూ... రైతాంగాన్ని సంతృప్తి పర్చింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు దొడ్డు వరిధాన్యాన్ని పండించకుండా ఈ యాసంగి సన్నరకాలను ఎక్కువ మంది రైతులు పెద్ద మొత్తంలో పండించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, సప్పులు చేసి రైతుల నుండి నేరుగా వరిధాన్యాన్ని కొనుగోలు చేయడం ప్రారంభించింది. దీనికి తోడు క్వింటాకు 500రూపాయల బోనస్ వెనువెంటనే రైతులకు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు అధేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని పసిగట్టిన తెలంగాణకు చెందిన సుమారు వంద మందికిపైగా వరిధాన్యం బ్రోకర్లు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లోని ఆంధ్రరైతుల నుండి తక్కువ ధరలకు అక్కడ సన్నధాన్యం కొనుగోలు చేసి సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల అధికారుల కళ్లుకప్పి, మరో విధంగా వారితో మిలాకత్ అయి, వేలాది లారీలను తెలంగాణ ప్రాంతం బార్డర్‌లో ఉన్న నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్‌తో పాటు కర్ణాటక, యాదగిరి జిల్లా సరిహద్దుల్లోకి, ఖమ్మం బైపాస్ నుండి వరంగల్, భూపాలపల్లి ప్రాంతాలకు సన్నవరిధాన్యాన్ని తరలించి, తెలంగాణ రైతుల



పేరిట వేలాది క్వింటాళ్ల వరిధాన్యం అమ్ముకుని సొమ్ము చేసుకోవడానికి 500రూపాయల బోనస్‌పై ఆంధ్ర ప్రాంతం వారితో కలిసి తెలంగాణ బ్రోకర్లు కన్నేసినట్లు తెలంగాణ పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలకు పక్కా సమాచారం అందింది. కృష్ణ, గుంటూరు జిల్లాలో నుండి ఎక్కువ మొత్తంలో వరిధాన్యం నకిలీ ధృవీకరణ పత్రాలతో తెలంగాణకు తరలించడానికి పన్నాగాలు పొందినట్లు ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. తెలంగాణ ప్రాంతంలో ఈ యాసంగిలో రైతాంగం పండించిన సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500రూపాయల బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం ప్రభుత్వానికి ఇప్పటికే ఒక యజ్ఞంగా మారింది. అలాంటిది ధాన్యం బ్రోకర్లు కొంతమంది తెలంగాణ ప్రాంత అధికారులతో కుమ్మక్కై రైస్ మిల్లర్లతో కలిసి అక్రమంగా ఏపి నుండి తెలంగాణకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వ బోనస్ ధరకు అమ్మి సొమ్ము చేసుకోవడానికై పన్నాగం పొందినట్లు తెలుస్తుంది. ఈ కుట్రలు సక్రమంగా అమలైతే తెలంగాణ రాష్ట్ర ఖజానాపై వేల కోట్ల ఆర్థిక భారం పడే ప్రమాదం పొంచి ఉందని ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అక్రమార్కులకు ఈ అవకాశం దక్కకుండా ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన రైతులు ఆ రాష్ట్రంలోనే అమ్ము కోవాలని తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా ప్రభుత్వం తగినన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఈ రాష్ట్ర రైతులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఈ అక్రమధాన్యం ఖమ్మం జిల్లాలోని అంతర్గత రహదారుల ద్వారా రాత్రివేళల్లో ధాన్యం బ్రోకర్లు లారీల్లో ఇక్కడి అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని తెలంగాణ ప్రాంతంలోని వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లోకి పెద్ద ఎత్తున వరిధాన్యాన్ని తరలించడానికి కుట్రలు జరిగినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల రైస్ మిల్లర్లపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఏపి నుండి దళారులు తీసుకువచ్చే సన్నవడ్ల వరిధాన్యానికి ముందుగా కొనుగోలు చేయడానికి తెలంగాణ అధికారులు మొగ్గు చూపుతారని, అంత సిండికేట్‌గా మారుతారని ఇంటలిజెన్స్ వర్గాలు వెల్ల డిస్తున్నాయి. తెలంగాణ రైతాంగం నష్ట పోకుండా ఉండాలంటే ఆంధ్ర ప్రాంతం నుండి వరిధాన్యం తెలంగాణ చెక్‌పోస్టుల వద్ద ఒక్క లారీ కూడా లోనికి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోగల్గితే నిజంగా తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందించే 500రూపాయల బోనస్ రైతాంగానికి ఇక పండగే.. పండుగ అని చెప్పవచ్చు.

# ఉద్యమకారునికి దక్కిన అరుదైన గౌరవం

### తనుగులవాసి అంబాల సదానందంకు దళిత రత్న అవార్డు...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామానికి చెందిన ఉద్యమకారుడు అంబాల సదానందంకు అరుదైన గౌరవం దక్కింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో "ధూమ్ ధామ్" తో పాటు ఇతర సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహణ సందర్భంలో తెలంగాణ సంస్క ృతికి ప్రతీకైన బోనమెత్తుకొని తనకున్న కళతో ప్రజల మనస్సును సదానందం గెలుచుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో వేదికలపై వందలాది కార్యక్రమాలలో బోనమెత్తుకొని నాడు ఉద్యమాన్ని కీలక దశలోకి తీసుకెళ్లడంలో తెలంగాణ ఉద్యమకారుడిగా తనదైన కీలకపాత్రను సదానందం పోషించారు. రాష్ట్రం ఏర్పడిన ఇన్నాళ్ల తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత ప్రజాపాలనలో గుర్తింపు లభించింది. మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన అంబాల సదానందం కు ఉత్సవ కమిటీ ఉపాధక్షులు బైరి వెంకటేష్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అంబాల సదానందం మాట్లాడుతూ.. దళిత రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, 135వ అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్, ఎస్సి, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దళిత రాష్ట్ర నాయకులు బత్తుల పాండు, సామజిక కార్యకర్త అంబాల రజనీకాంత్, జక్కే రాజేష్, అనిల్, సందీప్, అంబేద్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ఎసిపి మాధవి,సిఐ రామకృష్ణ గౌడ్...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏసిపి మాధవి,జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా అరైవ్, అలైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించి ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ క్షేమంగా తిరిగి రావాలనే లక్ష్యంతో రవాణా రంగానికి చెందిన వారితో విద్యార్థులతో సామాన్య ప్రజలతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం లాంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## పిసిపిఎన్డిటి ఆక్టును దుర్వినియోగం చేస్తే చట్ట ప్రకారం చర్యలు

### ..డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;** జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నస్ సెంటర్ లోటస్ డయాగ్నిస్ సెంటర్ ను బుధవారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి ఆక్టును (గర్భధారణకు ముందు ప్రసవ పూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994.) పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పి ఎన్ డి టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని, డయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించా లని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్టీపికి గుడ్ బై చెప్పి తెలంగాణ జాగృతిలో చేరిన అంబాల హరీష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్ వైఎస్ఆర్టీపీకి గుడ్ బై చెప్పి తెలంగాణ జాగృతిలో చేరారు. ఆయనతో పాటు యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఏప్రిల్ 14న మంగళవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబాల హరీష్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి ఈ వేదిక అనుకూలమని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే మార్పు దారులు..రోడ్డు భద్రతపై అవగాహన

## -డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

విద్యార్థులే సమాజ మార్పుకు మార్గదర్శులని, రోడ్డు భద్రతపై అవగాహన పెంపులో వారు కీలక పాత్ర పోషించాలని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని ఎంజేపీటీబీసీడబ్ల్యూ పాఠశాలలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సుమారు 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు కూడా ట్రాఫిక్ నియమాలను పాటించేలా చైతన్యం కల్పించాలని



సూచించారు. అలాగే విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేసి, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం పంచుకుంటూ స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందడమే కాకుండా, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి ఎండలపై గని కార్మికులకు హెచ్చరిక

వడదెబ్బపై అప్రమత్తత అవసరం

**ఆరోగ్య సంరక్షణకు నీరు, ఆహార నియమాలు కీలకం**



**గోదావరిఖని, ప్రభాత వార్త:** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గని కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని నిపుణులు సూచించారు. సింగరేణి రామగుండం ఏరియా1 పరిధిలోని ఓసీ 5 ప్రాంగణంలో బుధవారం ఉదయం నిర్వహించిన అవగాహన సదస్సులో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏరియా హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ కారమ్ పద్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎండల తీవ్రత వల్ల వడదెబ్బ (హీట్ స్ట్రోక్) ప్రమాదం అధికంగా ఉంటుందని, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పని సమయంలో తరచుగా నీరు తాగడం, ఎలక్ట్రోలైట్స్ వినియోగించడం, తగిన ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అలసట, తలనొప్పి, చెమటలు తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ గబాలే (ఎస్ఓఎం), పొనుగోటి శ్రీనివాస్ (సేఫ్టీ ఆఫీసర్), గుర్రం ప్రభుదాస్ (ఏఐటీయూసీ), పెరుమాళ్ల శ్రీనివాస్, గంధం రాములు తదితరులు పాల్గొన్నారు. సూపర్‌వైజర్లు, మహిళా కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పోరాటానికి ఫలితం దక్కింది

**బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పోరాటానికి ఫలితం దక్కింది అని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. రామగుండం మండల తహసీల్దార్‌ను నియమించకపోవడంతో కార్యాలయం సిబ్బంది గత 10 రోజులుగా మూకుమ్మడి సెలవులో ఉండటంతో కార్యాలయానికి తాళం పడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దీనిపై ఈ నెల 13న బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తమ వినతిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే రామగుండం తహసీల్దార్‌గా సునీతను డిప్యూటేషన్‌పై నియమించినట్లు తెలిపారు.



ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజెపి చేసిన ఈ పోరాటం విజయవంతం కావడం పట్ల కందుల సంధ్యారాణి సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల కష్టాల్లో తోడుంటామని, ఏ సమస్య వచ్చినా నిరంతరం పోరాడుతామని కందుల సంధ్యారాణి వెల్లడించారు.

# ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సేవలను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే ప్రధాన లక్ష్యమని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. గురువారం నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటికి తక్షణ పరిష్కారం చూపడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల ఎంపీడీవో దివ్యదర్శనరావు తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మందులు వాడితే టీబి నయమవుతుంది

**కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:** టీబి ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడితే పూర్తిగా నయం అవుతుందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో టీవీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస మాట్లా డుతూ నిక్షయ్ శివీర్ కార్యక్రమంలో భాగంగా టీబి జబ్బు వస్తే ఎలాంటి భయం లేదని ప్రభుత్వాసుపత్రిలో టీబీ జబ్బు నయం చేసే మందులు అం దుబాటులో ఉన్నాయి అన్నారు. టీబి లక్షణాలు ఉన్నట్లయితే తగు జాగ్రత్తలు తీసుకుంటే పూర్తిగా నయమై అనారోగ్యం నుంచి ఆరోగ్యవంతులుగా కోలు కుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ డి శ్రీనివాస్, ఏపిఎం లవ కుమార్, సీసీలు మహిళలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో అనిల్ రెడ్డి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను అలాగే నర్సరీని పర్యవేక్షించిన ఎంపీడీవో అనిల్ రెడ్డి ఈ సందర్భంగా ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో ఉపాధి కూలీలకు ఓ ఆర్ ఆర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ పిట్టల రవికుమార్ కార్యదర్శి అమూల్య ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



## పెద్దపల్లి వార్త

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై సమగ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, కాలనీలు, ప్రధాన చౌరస్తాల వద్ద విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో మానవ హారాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం కల్పించినట్లు తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షితంగా రోడ్డు దాటే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, వారి ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అవసరంపై లేఖలు రాయించారు. విద్యార్థులు తమ ప్రియమైన నాన్నకు ఉత్తరాలు రాస్తూ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని, నాన్న హెల్మెట్ ధరించు, మాకు అమ్మకు కూడా హెల్మెట్ తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఆటోలలో ఓవర్ లోడ్, పాఠశాల వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించడం, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ పై చలాన్లు విధించారు. పాఠశాలల సమీపంలో అతివేగంగా వాహనాలు నడపడం, పిల్లలు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్.ఐ రమేష్, అనూష ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం బాల్ రాజు పల్లి గ్రామంలో బుధవారం రామగిరి ఖిల్లా కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్. కిరణ్ కుమార్, డాక్టర్ వినోద్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భూమి సుపోషణ, సంరక్షణ కృషి వికాస్ అభ్యాస్, సమతుల్య ఎరువుల వినియోగం పై అవగాహన కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షలు వాటి ప్రాముఖ్యత, నేలలో సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బనమ్ ప్రాముఖ్యత, అధిక యూరియ వాడకం వల్ల కలిగే అనర్థాలు, సమతుల్య ఎరువుల వాడకం గురించి వివరించారు. ఈ సమావేశంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్. కిరణ్ కుమార్, డాక్టర్. టి.వినోద్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష, సర్పంచ్ కుంటూరీ అంజమ్మ, ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్, ఏఎంసి డైరెక్టర్ కోరుకంటి అంజమ్మ, ఏఈఓ టీ.రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా మరమ్మత్తు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామలో బుధవారం సింగిల్ ఫేస్ కరెంటు లైన్ కింద ఉన్న చెట్లను తొలగించి, విలేజ్ కి వచ్చే కరెంటు సింగిల్ ఫేస్ అంతరాయము లేకుండా ఏ బి స్విచ్ కంట్రోల్ ని ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ యాదగిరి జోష్ణ శ్రీనివాస్ తెలిపారు దీనికి సహకరించిన కరెంటు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి శ్రవణ్, వార్డ్ సభ్యులు, విద్యుత్ సిబ్బంది ఏ ఎల్ ఎం రాకేష్, హెల్పర్స్ శివ, కుమారస్వామి, గ్రామస్తులు ఉమ్మయ్య, ప్రభాకర్, నరేష్ పాల్గొన్నారు



# సరైన పోషణతోనే సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ

**కొండగట్టులో ఘనంగా పోషణ పక్షం**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ పవిత్ర**

మల్యాల/ ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలను సక్రమంగా వినియోగించుకొని, పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు తోపాటు ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని మల్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ పవిత్ర అన్నారు, బుధవారం మండలంలోని ముత్యంపేట సెక్టార్ పరిధిలోని కొండగట్టు లో పోసిన పక్వాడ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణ పోషక పదార్థాలు చిన్నారులు, గర్భిణీలు ఎదుగుదల మూడు నెలలకు పిల్లల అభివృద్ధిపై తల్లిదండ్రుల పాత్ర పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా చిన్నాన్నకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న బాలామృతం, కోడిగుడ్లు, పెరటి తోటలో ఆకుకూరలు, పిండి పదార్థాలు తదితర పోషక విలువలు కలిగిన పదార్థాలతో ప్రదర్శన నిర్వహించి వీటి వలన ఆరోగ్య లాభాలను వివరించారు, కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లు శోభ రాణి, పద్మ, శారద, మమత, వివో సుమల లు ఆశ వర్కర్లు పద్మ పాల్గొన్నారు,




# చొప్పదండి వార్త

## గొల్లపల్లె లో సర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని గొల్లపల్లి అంగన్ వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలను నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, అనంతరం గర్భిణీలకు సీమంతాలు , పోషక పదార్థాలను పంపిణీ చేశారు, ఉప సర్పంచ్ మోత్కు ఎర్రయ్య, వార్డు సభ్యులు చాట్లపల్లి చందు, కొత్త రాధా, శ్రీనివాస్, కొండూరి పుష్ప,ఏనుగందుల సుజాత, గడ్డం పూజిత తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ విద్యార్థిని అభినందించిన కలెక్టర్

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల మండలంలోని కేజీబీవీ పాఠశాలలో 202526 లో ఇంటర్మీడియట్ లో మొదటిసారి ప్రవేశపెట్టిన కంప్యూటర్ సైన్స్ ఒకేషనల్ కోర్సులో చేరి అత్యధిక మార్కులు సాధించిన అప్సా నా అనే విద్యార్థిని బుధవారం కలెక్టరేట్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు, ఆయనతోపాటు అడిషనల్ కలెక్టర్ లతా జిల్లా విద్యాధి.కారి రాము , మల్యాల కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు,

## రోడ్ సేఫ్టీ అవగాహన పై విద్యార్థులతో మానవహారం

గంగాధర,ప్రభాత వార్త :



ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు రోడ్డు ప్రమాదాలు తగ్గించడం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు గంగాధర లోని వివేకానంద పాఠశాల విద్యార్థులతో కలిసి ఎక్స్ రోడ్ వద్ద మనవ హారం నిర్వహించారు రోడ్డు నిబంధనలను పాటించడం ఎంత ముఖ్యమో హెల్మెట్ దారణ సీట్ బెల్ట్ వినియోగం మితివేగం పాటించడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని అందించారు వివేకానంద పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోటీలు నిర్వహించడం జరిగింది . వ్యాస రచన చిత్రలేఖనం పోటీలు విద్యార్థులకు నిర్వహించారు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్ఐ వంశీకృష్ణ బహుమతులు ప్రధానం చేసి అభినందించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నప్పటినుంచే పిల్లల్లో సరైన అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలు ఘనసీయంగా తగ్గించవచ్చునని గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రామడుగు,ప్రభాతవార్త:



రామడుగు గ్రామా సర్పంచ్ మహమ్మద్ మొయిజ్ తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యూనిస్ ఇటీవల అనారోగ్యం తో మృతిచేందగా బుదవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట గ్రామ ఉపసర్పంచ్ పెందోట రాజు కాంగ్రెస్ నాయకులు రాజానర్సింహా, కోల రమేష్,పంజాల శ్రీనివాస్, అనుపురం పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థికచేయూత

చొప్పదండి,ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామానికి చెందిన బాసం సునీత స్వామిల కూతురు అనుష్క (విద్యార్థిని)కి పై చదువులకోసం బుధవారం కాంగ్రెస్ నాయకుడు మచ్చ రమేష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మొదుంపెల్లి మహేష్,గడమల్ల గంగారం,కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, ఎల్లాల సంతోష్ రెడ్డి,పిట్ట కనకయ్య, బూస అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి భవన నిర్మాణానికి నిధులు ఇవ్వండి

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల పద్మశాలి సంఘం భవన నిర్మాణానికై ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని మల్యాల మండలం పద్మశాలి సంఘం నాయకులు బుధవారం కరీంనగర్ వెళ్లి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి విజ్ఞప్తి చేశారు, గ్రామాల్లో కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నందున మల్యాల మండలంలో పద్మశాలి సంఘం భవనానికి కూడా నిధులను మంజూరు చేయించాలని ఈ మేరకు పద్మశాలి సంఘం కు చెందిన పలువురు నాయకులు బుధవారం ఎమ్మెల్యే స్నత్య కు వినతి పత్రం అందజేశారు, ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు సంఘ నాయకులు తెలిపారు, కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ముల్కమల్లయ్య, ఉపాధ్యక్షులు వీరబత్తిని ప్రతాప్, ప్రసాద్ ప్రతాప్ సంయుక్త కార్యదర్శి భూదారపు గంగమల్లు, ప్రధాన సలహాదారులు కొండ బత్తిని గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, సహాయ కార్యదర్శి బాల శ్రీనివాస్ పాల్గొన్నారు,

## కొండగట్టు నిత్యాన్నదాన సత్రంకు భక్తుడు విరాళం

మల్యాల/ ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తులకు ఉచితంగా అందజేస్తున్న నిత్యాన్నదాన సత్రం కు బుధవారం వేములవాడ కు చెందిన భక్తులు అమరగొండ కిషన్ దంపతులు రూ,80 వేలను విరాళంగా అందజేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు, ఆలయ ఏ ఈ ఓ హరిహర నాథ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ పాల్గొన్నారు,

# ఎల్లమ్మ గుడి నిర్మాణానికి మూడు లక్షల విరాళం

రామడుగు,ప్రభాతవార్త :

రామడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి రేణుకా మాత ఎల్లమ్మ గుడి నిర్మాణంలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి రామడుగు గ్రామానికి చెందిన గని బాయ్ కుటుంబ సభ్యులు,యాకూబ్ టెంట్ హౌస్ ఖదీర్ కుమారులు, గోపాల్ రావుపేట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ అజీజ్, సోదరులు హనీఫ్ లు వారి తాత జ్ఞాపకార్థం ఎల్లమ్మ గుడికి మూడు లక్షల రూపాయలు



విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు వారిని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల జగన్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షుడు గోనెపల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడు అనుపురం రాజయ్య, సభ్యులు పూరేళ్ల మనోజ్, పరశరాములు,తిరుపతి,మూల శ్రీను,గుర్రం శ్రీకాంత్, శంకరయ్య, పూరేళ్లశేఖర్ ,రాయమల్లు,తిరుపతి గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన సదస్సు

**- బొల్లారం గ్రామంలో ఉత్సాహభరిత స్పందన**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:** వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవామృతం, ఘన జీవామృతం, పంచాంగవ్యవ్వ తయారీ విధానం, వాటి వినియోగ ప్రయోజనాలు గురించి నిపుణులు విపులంగా వివరించారు. రసాయన ఎరువుల వినియోగం వల్ల భూమి సారత తగ్గిపోతుండగా, ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం కాపాడబడటంతో పాటు పంటల నాణ్యత పెరుగుతుందని తెలియజేశారు. పంట మార్పిడి ప్రాముఖ్యతను వివరించి, సన్నలు వరి సాగు విధానంపై రైతులకు సూచనలు ఇచ్చారు. అలాగే ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని, రైతులు ఈ పంట వైపు దృష్టి సారించాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు ప్రకృతి పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ఇంచార్జి శ్రీకాంత్ సార్, మండల



వ్యవసాయ అధికారి వినీత రెడ్డి, ఏఈఓ దీపిక, ఆయిల్ పామ్ క్లస్టర్ ఇంచార్జి శ్రీకాంత్ పాల్గొని రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. గ్రామ సర్పంచ్ సౌజన్య-మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో బొల్లారం గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సదస్సు ముగింపు సందర్భంగా రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని తమ పొలాల్లో అమలు చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. అధికారులు కూడా అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

## యువత ప్రతిభకు వేదికైన కేసీఆర్ కప్-2026

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో నిర్వహించిన కేసీఆర్ కప్-2026 టోర్నమెంట్ ఫైనల్ ఉత్సాహంగా జరిగింది. ఈ పోటీలలో మర్రిపల్లి గ్రామ యువత మాత్రమే కాకుండా, రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల నుండి వచ్చిన యువ క్రీడాకారులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి ..చల్మెద లక్ష్మీ మనర సింహారావు.. విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఫైనల్లో వేములవాడ సూపర్ జెయింట్స్ మరియు వేములవాడ లయన్స్ తలపడగా, వేములవాడ సూపర్ జెయింట్స్ విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50,000, రన్నరప్ జట్టుకు రూ.20,000 బహుమతులు అందజేశారు. మ్యాచ్ ఆఫ్ ది సిరీస్ ఉత్తమ బ్యాట్స్‌మన్ బుర్ర పరశురాం కు రూ.3,000 + రూ.1,000, ఉత్తమ బౌలర్ శరత్ కు ..1,000 నగదు బహుమతులు ఇచ్చారు. ఇతర జట్ల క్రీడాకారులకు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ..కే.టి. రామారావు.. యువత ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ ముందుంటారని, పార్టీ స్థాపన 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకల భాగంగా ఈ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపు-ఓటములను సమానంగా






స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చూపిన యువతను అభినందించారు. కార్యక్రమంలో రూరల్ మండలాధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, పెండ్యాల తిరుపతి, శ్రీనివాసరెడ్డి, సుమన్, బాల్ రెడ్డి, కడారి తిరుపతి, నరేష్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**- మూలవాగు ఇసుక రీచ్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీలు**

**వేములవాడ, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలవాగు ఇసుక రీచ్‌ను డీఎస్పీ శ్రీనివాసులు ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్‌తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల విధానం, రవాణా అనుమతులు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం మన ఇసుక వాహనం ఆన్‌లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార



నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు.

## మురికి నీరు త్రాగేది ఎలా!

**-కాలనీవాసుల ఆందోళన**

**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు మురికిగా రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. శుద్ధమైన త్రాగునీరు అందించాలని ఆశించిన ప్రజలకు, ప్రస్తుతం కలుషిత నీరు రావడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. త్రాగునీరు పూర్తిగా మురికిగా ఉండటంతో ప్రజలు దానిని తాగడానికి మాత్రమే కాకుండా, రోజువారీ అవసరాలకు కూడా ఉపయోగించలేని పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో నీరు దుర్వాసనతో రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారుమిషన్ భగీరథ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతోకాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్య పునరావృతంఅవుతుండటంతో ప్రజలు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ఈ పరిస్థితిలో మరింత కష్టాలు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం ప్రత్యామ్నాయ వనరులపై ఆధారపడాల్సి వస్తోందని, అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందని కాలనీవాసులు తెలిపారు.



ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన పరిష్కారం లభిం చలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, నీటి శుద్ధి ప్రక్రియను మెరుగు పరచాలనిపైపులైన్లలో ఉన్న లోపాలను సరిచేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలె త్తకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని, సురక్షితమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యత అని కాలనీవాసులు పేర్కొన్నారు.

## అంగన్వాడిలో అన్నప్రాసన

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించినట్లు సర్పంచ్ వంకాయల గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని, అప్పుడే వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకాయల గౌతం, దేవయ్య, అంగన్వాడి టీచర్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఉపాధి కూలీలకు మజ్జిగ పాకెట్ల అందజేత

**సర్పంచ్ జిన్న అనూష**



**కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:** ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు సర్పంచ్ జిన్నా అనూష తెలిపారు. బుధవారం మండలంలోని పల్లిమక్త గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి ,కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకోవాలని ,ఎండలో పని చేయకూడదన్నారు. జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని సర్పంచ్ సూచించారు. ఆమె వెంట ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజయ్య, బీఆర్ఎస్ నాయకుడు జిన్న అనిల్ కుమార్, వార్డు సభ్యులు జాగిరి కిరణ్, చిద్రవేణి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదర్, రేగుల పరశురాములు ఉన్నారు.

## ధర్మారంలో మద్యపాన నిషేధం

**తీర్మానం చేసిన పాలకవర్గం**

**అమ్మితే రూ.20 వేలు జరిమానా**

**పట్టించిన వారికి రూ.5 వేలు నజరానా**



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తున్నట్లు సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ తెలిపారు. బుధవారం మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీలో సర్పంచ్ బాలాజీ అధ్యక్షతన పాలకవర్గం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో ఈనెల 20 నుంచి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధిస్తున్నట్లు ఏకగ్రీవంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులో పూర్తిగా మూసివేయాలని, ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు గ్రామంలో చేపడితే రూ. 20 వేలు జరిమానా విధించడం జరుగుతుందని జరుగుతుందని, పట్టించిన వారికి రూ.5 వేల నజరానా ఇవ్వబడు తుందన్నారు. దీనికి పూర్తి మద్దతు ప్రజల నుండి అందించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు ఉన్నారు.

## మున్సిపల్‌లో కో ఆప్షన్ ఎన్నికల సందడి

**- నేటి నుంచి 22 వరకు అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల సందడి మొదలైంది. నేటి నుంచి 22వ తేదీ వరకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు పత్రాలను స్వీకరించనున్నారు. మొత్తం 4 కో ఆప్షన్ సభ్యులకు ఎన్నిక జరుగనుంది. అర్హులైన అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వాలని మున్సిపల్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో రాజకీయ పార్టీల్లో ఎన్నికల హడావుడి ఊపందుకుంది. వేములవాడ మున్సిపల్ పరిధిలో మొత్తం 28 వార్డుల ఉండగా, ఇందులో కాంగ్రెస్ 14, బిజెపి 8, బిఆర్ఎస్ 4, ఇండిపెండెంట్లు 2 గెలుచుకుంది. కాంగ్రెస్‌కు మెజారిటీ ఉండటంతో మున్సిపల్‌ను కైవసం చేసుకుంది. ఫిబ్రవరి 21వ తేదీన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ మున్సిపల్ 2019 చట్టం ప్రకారం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగిన 60 రోజుల లోపు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఓవైపు మున్సిపల్ అధికారులు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సిద్ధం కాగా, రాజకీయ పార్టీల నేతలు సభ్యులను ఎన్నుకోవడంలో నిమగ్నమయ్యారు.

# వ్యవసాయంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## ఏఎంసీ చైర్మన్ వైనాలరాజు

రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని రైతులు కర్ణాటక వ్యవసాయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కమాన్ పూర్ ఏఎంసీ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. బుధవారం కర్ణాటక రాష్ట్రంలోని గదక్ లో ఉల్లి పంట సాగుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ధార్వాడ్ జిల్లా హుబ్లీలో లో గల వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించారు. అలాగే హవేరీ జిల్లా బ్యాడీ ప్రాంతంలో సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఈ మార్కెట్ 435 ఎకరాల్లో విస్తరించి ఉందని పేర్కొన్నారు. ప్రతి రైతు వ్యవసాయంపై ఆధారపడి పంటలను పండించడం జరుగుతుందని పేర్కొన్నారు. కర్ణాటకలో ఉల్లితోపాటు పత్తి, వేరుశెనగ, ఆలుగడ్డ, మిర్చి పంటలు పండిస్తారని ఆధునిక టెక్నాలజీతో పంటలు పండించడం జరుగుతుందని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రాంతంలోని రైతులు సైతం వీరిని ఆదర్శంగా తీసుకొని పంట మార్పిడి చేసుకొని పంటలు పండించుకోవాలని వైనాల రాజు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా అసిస్టెంట్ మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రసాద్ టెక్నికల్ టెండర్ ఆఫీసర్ మనోహర్ లు చైర్మన్ కు డైరెక్టర్లకు అవగాహన కల్పించారు. పర్యటనకు వెళ్లిన వారిలో డైరెక్టర్లు ముస్కుల నరేందర్ రెడ్డి, ఆ రెల్లి శ్రీనివాస్, సిద్ధం మురళీకృష్ణ, దాసరి గట్టయ్య, పుల్లెల సతీష్, గుమ్మడి వెంకన్న, గుగులోతు ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలి

## మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్

రామగిరి ప్రభాతవార్త:

బాలల హక్కులను పరిరక్షించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని మండల ప్రత్యేక అధికారి కే .శ్రీనాథ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో సమావేశం నిర్వహించి రామగిరి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ నిర్వహించి ఇందులో ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, అనాధ పిల్లలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల



హక్కులను పరిరక్షించాలని సూచించారు. అదేవిధంగా రామగిరి మండలంలో బాలలహక్కులను పరిరక్షించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, ఎస్సై శ్రీనివాస్, ఎంపీ ఓ సమ్మిరెడ్డి ,మంథని ప్రాజెక్ట్ సిడిపిఓ పుష్పలత, ఎంఈఓ కొమురయ్య, ఏపీఎం పద్మ ,ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్, సర్పంచులు పల్లె ప్రతిమ, రేండ్ల శారద, కొండవేన దివ్య,మంతెన చంటి, ఇల్లందుల సంజీవ్,పుల్లెల భాగ్యలక్ష్మి, కన్నూరి రవీందర్, రోడ్డ మోనిక,వీరగోని రమదేవి డిసిపియు సంతోష్, శ్రావణ్, హరీష్ మరియు సతీష్ పాల్గొన్నారు.

# ఆదివరాహ స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం నియామకం

## ఆలయ చైర్మన్‌గా దామోదర్

**రామగిరి ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం నియామకం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ నూతన చైర్మెన్ గా జూలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుముస్త్యాల దామోదర్ నునియమించారు. డైరెక్టర్లుగా నియమితులైన వారు చాట్ల రాయమల్లు, తాళ్ల భాగ్య లక్షీ మ్రనారాయణ, పిల్లి రాజు,సాగి శ్రీనివాస్ రావు, తిమ్మరాజు గిరిజ సంతోష్, తీగల రాజయ్య,కుందారపు శంకర్. గాజుల శ్రీనివాస్, బుస శ్రీనివాస్ ,బొజ్జసతీష్,అనవేన శ్యామల సదయ్య,కొంతం శ్రీనివాస్,మల్యాల మల్లేష్, ఎక్స్ అఫీషియో మెంబర్ గా ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్లవరప్రసాదచార్యులు నియమించారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ఐటీ,



పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు నూతన చైర్మెన్, డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్..

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి83, డి86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న , ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. సాగునీరు కాలువల చివరి



ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుం టూ,కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి, పంటలను సమృద్ధిగా పండిం చుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతి

ఓదెల,ప్రభాత వార్త:

మక్కల, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఓదెల మండల తహసీల్దార్ ధీరజ్ కుమార్ కు బుధవారం వినతిపత్రం అందజేసినారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఓదెల మండలంలో మొక్క జొన్న చెన్లు కోసి చాలా రోజులు అవుతున్నాయని అలాగే వరి కోతలు వేగంగా జరుగుతున్నాయని ధాన్యం



ఆరబో యటానికి స్థలం లేక రైతులు ఇబ్బం దులకు గురయ్యే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బోడకుంట నరేష్ మాజీ ఆలయ డైరెక్టర్ చింతం వెంకటస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు

# మంథని వార్త

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:



అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు మంథని పట్టణంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్, కూరగాయల మార్కెట్, అంబేద్కర్ నగర్ రద్దీ గల ప్రాంతాల్లో అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు పంచుతూ ప్రజలకు అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వరి కోతలు జరుగుతున్న సమయంలో రైతులు వరిగడ్డిని కాల్చకుండా ఉండాలని, అలా చేయడం వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి శివశంకర వరప్రసాద్, ప్రధాన అగ్నిమాపకుడు సదానందం, వాహన చోదకుడు రమేష్, అగ్నిమాపకుడు శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీపాద కాలనీకి అమృత రాజయ్య పేరు పెడతాం

మంథని ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే పవర్ హౌస్ కాలనీలో అమృత రాజయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, ఈ కాలనీ నిర్మాణానికి కృషిచేసిన అమృత రాజయ్య పేరును ఈ కాలనీకి నామకరణం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారంమంథని పట్టణంలోని పవర్ హౌస్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ సీనియర్ నాయకుడు తగరం శంకర్ లాల్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై జరుగుతున్న రాజకీయ దాడులు, బెదిరింపులను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. పవర్ హౌస్ కాలనీ అణగారిన వర్గాల పోరాటాల గడ్డ అని గుర్తు చేసిన నాయకులు, 198385 కాలంలోనే అశోక్ కుమార్ నాయుడు, అమృత రాజయ్య వంటి మహనీయులతో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం పోరాడి గుడిసెలు వేయించిన చరిత్ర తమదేనని తెలిపారు. పేదల కోసం పోరాడిన అమృత రాజయ్య విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, గతంలోనే ఈ విషయాన్ని పుట్ట మధూకర్ ప్రతిపాదించారని వారు వెల్లడించారు. ఇటీవల మంథనిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సమక్షంలోనే రామగుండం ఎమ్మెల్యే చేసిన “నరికేస్తాం“ అనే వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హింసను ప్రేరేపించే చర్యగా వారు అభివర్ణించారు. సమావేశంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ ,మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ ,మాజీ కౌన్సిలర్ కాయితీ సమ్మయ్య ,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య ,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, నాయకులు పుప్పాల తిరుపతి పోలు కనకరాజు ,అసిఫ్, పిల్లి సత్యనారాయణ, మాదాసు అనిల్, సంతోష్, శ్రీకాంత్, పెంటరీ శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చిరుతల మహాభారతం నాటికకు విశేష ఆదరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట గ్రామంలో నిర్వహిస్తున్న చిరుతల మహాభారతం నాటిక మంగళవారం రాత్రి మూడవ రోజు కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ద్రౌపతి వస్త్రాభరణం, పాండవుల వనవాసం వంటి భావోద్వేగభరిత సన్నివేశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు.పాండవులు వనవాసంలో ఉన్న సమయంలో అర్జునుడు శంకరుని అనుగ్రహం కోసం తపస్సు చేసి పాశుపతాస్త్రం పొందాలని వేదవ్యాస మహర్షి ఉపదేశించే ఘట్టం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. ఈ సన్నివేశాలు నాటికకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ నాటికలో వేదవ్యాసుడిగా తిప్పర్తి సత్యాచార్యులు, అర్జునుడిగా మిల్కూరి కిషన్, ద్రౌపదిగా రాజు రాజేందర్, మోహినీ దేవిగా పాదం నరేష్ తమ పాత్రలను జీవించి చూపిస్తూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.గత మూడు నెలలు పాటు ప్రత్యేకంగా శిక్షణ పొంది మహాభారత ప్రదర్శనను నిర్వహిస్తుండడం విశేషం. గ్రామానికి చెందిన రాజు మల్లేశం, రాజిరెడ్డి, మిల్కూరి కిషన్,



నరేష్, జంగిలి తిరుపతి పాండవులుగా, బంగుడపు తిరుపతి దుర్యోధన, జంగిలి వంశీ దుశ్శాసన పాత్రలను పోషించారు. ప్రత్యేకమైన క్యాస్టూమ్స్, నృత్యాలతో మహాభారత నాటకాన్ని ప్రదర్శిస్తున్నారుఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, బోధకులు రాజేశం గారు హాజరై కళాకారులను అభినందించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాటికను ఆస్వాదించారు.ఆదివారం ప్రారంభమైన నాటక ప్రదర్శన గురువారంతో ముగియనుంది.

## దళిత రత్న అవార్డు అందుకున్న రమేష్

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన అంకమల్ల రమేష్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు అందజేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో గోసంగి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి అంకమల్ల రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్నఅవార్డు ప్రధానం చేశారు. డా "బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సావ కమిటీ వైస్ ఛైర్మన్ 57 ఉప కులాల రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ , రాష్ట్రఉపాధ్యక్షులు ఔషధం రవీందర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి అంకమల్ల రమేష్



మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరెన్నో సేవకార్యక్రమాలు చేస్తానన్నారు. అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మల్లెల సాయి చరణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శ

ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని బుధవారం రోజున మాజీ జడ్పీటీసీ వ్యాల్లా అనిత దేవేందర్ రెడ్డి అత్తమ్మ కీ:శే: లు వ్యాల్లా వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం ముంజపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చేర్మెన్ ఏలేటి కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,ఎండపల్లి మాజీ సర్పంచ్ మారాం జలంధర్ రెడ్డి, ఏఎంసి తాజా మాజీ చేర్మన్ గుండేటి గోపిక,జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం,ఉద్యమ కారుడు పడిదం వెంకటేష్,కోమటిరెడ్డి సంజీవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ఫైలేరియా లాంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆరోగ్యశాఖ అధికారుల సమావేశం నిర్వహించారు. ప్రజలు ఫైలేరియా లాంటి వ్యాధుల బారిన పడకుండా, అలాంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి చర్చించారు. ఈనాటి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ హేమంత్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అర్చన, తవుటు రామచంద్రం, సహాయ మలేరియా అధికారి అయిల సత్యనారాయణ, ప్రభుత్వ ధవఖాన ఆర్ఎంఓ డాక్టర్ శ్రీపతి, పడాల శంకర్,ఆవారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

ప్రభాతవార్త కోనరావుపేట



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ మనరసింహారావు అన్నారు. కోనరావుపేట మండలంలో నిర్వహించిన కేసీఆర్ కప్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఫైనల్ పోటీలో కోనరావుపేట జట్టు (కోనరావుపేట సూపర్ కింగ్స్) మరియు నిజామాబాద్ జట్టు తలపడగా, కోనరావుపేట సూపర్ కింగ్స్ విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ.50,000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయగా, రన్నరప్‌గా నిలిచిన నిజామాబాద్ జట్టుకు రూ.20,000 నగదు బహుమతి ప్రదానం చేశారు.మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా పాక రంజిత్ ఎంపికై రూ.5,000 నగదు బహుమతి అందుకున్నారు. ఇతర క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని, కేసీఆర్ కప్ టోర్నమెంట్ ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచులు నాగరాజు, అరవింద్ రావు, స్వామి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, ఎదురుగట్ల చంద్రయ్య, గోపు పరశురాములు, భూమ్ రెడ్డి, మహేష్, శివతేజ, ప్రసాద్, మహేందర్, నవీన్, శ్రీనివాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వకుంటే అగ్రవర్ణాలకే లాభం

బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్
ఆకుల స్వామి వివేక్ పటేల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం)లో బీసీ మహిళలకు న్యాయం జరగాలంటే తప్పనిసరిగా సబ్ కోటా అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు.

# ధర్మపురి వార్త



## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ రాయిల్ల శ్రీనివాస్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ కొండయ్య చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ గ్రామ ప్రజలకు మరియు గ్రామ పెద్దలకి బాలవివాహంపై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, మహిళల కోసం 181 సౌకర్యాన్ని అవసరం ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా సాధికారిక కోఆర్డినేటర్ కొండయ్య, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్,గ్రామ సర్పంచ్ రాయిల్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ పంచాయతీ కార్యదర్శి నవ్య శ్రీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ మోనిక, అంజమ్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలంలో గంజాయి పట్టివేత

**బుగ్గారం ప్రభాతవార్త:**బుగ్గారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం వద్ద గంజాయి వినియోగిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం నిర్వహించిన తనిఖీలలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామానికి చెందిన గజ్జెల తిరుమల్ (17), బుగ్గారం గ్రామానికి చెందిన నక్క నవీన్ (23) గంజాయి సేవిస్తూ కనిపించారు. వీరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా సుమారు 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ జి. సతీష్ తెలిపారు. మండలంలో గంజాయి వినియోగం, విక్రయం, నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సంబంధిత సమాచారం ఉంటే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## 19న మగ్గిడి ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

**ధర్మపురి,ప్రభాతవార్త:**ధర్మపురి మండలం మగ్గిడి లోని ఆదర్శ పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరంకు గాను 6 నుండి 10 వ తరగతి విద్యార్థుల ప్రవేశం కోసం ఈనెల 19న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాయవలసి ఉంటుందని, 6 వ తరగతి ప్రవేశం కోసం ఉదయం 10 గం.నుండి మధ్యాహ్నం 12 గం వరకు,7 నుండి 10 తరగతుల ప్రవేశం కోసం మధ్యాహ్నం 2 గం నుండి 4 గం.వరకు ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## కస్తూర్బా గాంధీ విద్యార్థినుల ప్రతిభ

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ కళాశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన కంప్యూటర్ సైన్స్ గ్రూప్ లో ముగ్గురు విద్యార్థినులు ప్రతిభ కనబరిచి,అత్యుత్తమ మార్కులు సాధించారు.కళాశాల విద్యార్థినులు కె.అనన్యకు 486 మార్కులు లభించగా,సి హెచ్. హన్సిక రాణికి 482 మార్కులు, కె.లహరికి 481 లభించాయి. ఈ సందర్భంగా సదరు విద్యార్థినులను మండల విద్యాధికారిని సీతాలక్ష్మి, కళాశాల ప్రత్యేక అధికారిని వి.అరుణ, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:







విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చుని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఇ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పాత్రికేయుల సమావేశానికి, విద్యార్థుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికలతో, అత్యు త్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని తెలిపారు. బుధవారం సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు..103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని తెలి పారు.అందులోసానీక494,ఆదిత్య 492, ఎం. శ్రీహిత, ఏ.హర్ష,ఏ.శ్రీనిత 490,కే.ఓం కార్తికేయ, కె.అస్మిత, కే.అభిజ్ఞ 488, ఏ.స్వరవిస్మృతి 487, ఎం.శ్రీగౌరీ 486, కె.వర్ధిని 485, ఉదయశ్రీ, వి.అభిరామ్ 484, కే.మోక్స్, జి. సాయి సుశేన్,ఈ ప్రమేష్ రెడ్డి 483 మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశా రు. విద్యాసంస్థ ప్రారంభించిన నాటినుండి అల్ఫోర్స్ సీబీఎస్ఇ పైచేయి సాధిస్తుందన్నారు.ఘన విజయాలను సాధించడానికి తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు, అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో మెరిసినటువంటి విద్యార్థులందరికీ అభినం దనలు తెలిపి పుష్పగుచ్ఛాలను అందజేశారు.రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది, తల్లిదం డ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు..

# సిబిఎస్ఈ పది ఫలితాలలో పారమిత విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





సెంట్రల్ బోర్డు సిబిఎస్ఈ విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలలో ఆప్షనల్ సబ్జెక్టులు కాకుండా,మెయిన్ సబ్జెక్టులలో 500 మార్కులకు 492 మార్కులతో చెన్న శ్రీశాంత్ జిల్లాలో మొదటి స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపికృష్ణ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు..ఈ ఫలితాల్లో మొత్తం 347 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.వారిలో యం.శ్రీవర్షిణి 487, కె. అగస్త్య 486, యం.పంజ్వాని 485, గంప సహస్ర 485, యం.రాహుల్ 485 , సి. హెచ్. వెంకట మోక్షిత్ 485, దియా బుల్డాక్ 483 , యం. సాయి అక్షర 481, యం. డి. అబ్దుల్ అరహాన్ లతీఫ్ 481, పి.రిధి 480 సాధించినట్లు వెల్లడించారు.సబ్జెక్టుల వారీగా 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు గణితంలో 3,ఆంగ్లంలో 2, తెలుగులో 17,సామాన్య శాస్త్రంలో 1, సాంఘీక శాస్త్రంలో 99శాతం మార్కులు 4 గురు విద్యార్థులు సాధించారనీ తెలిపారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదన్నారు. అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు, వినోదరావు,రశ్మిత,రాకేష్,వియుఎం ప్రసాద్,హన్మంతరావు, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు,రాము, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అవగాహనతోనే ప్రమాదాల నియంత్రణ: సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చుని సిపి గౌస్ ఆలం అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా బుధవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ రోజు కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉన్నారని పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిరహవీర్ పథకం కింద ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ బాధితులకు కూడా ఆర్థిక సాయం అందుతుంది. ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి రహవీర్ పథకం లో భాగంగా ప్రభుత్వం రూ. 25 వేల బహుమతి అందజేస్తుందని తెలిపారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, తమ విద్యాలయ ప్రాంగణం డ్రగ్ ఫ్రీగా ఉందని, ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు క్యాంపస్ అంతటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చివరిగా విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు యూనివర్సిటీ వీసీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్టేషన్ అధికారి (ట్రైనీ ఐపీఎస్) సో హం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి

**-కాంగ్రెస్ పోవాలి.. బిఆర్ఎస్ రావాలి**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాతవార్త :



రేవంత్ రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలి కాంగ్రెస్ పోవాలి బి ఆర్ ఎస్ రావాలి అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి పేర్కొన్నారు సారంగపూర్ మండలంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశములో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ మనం ఇక్కడ ఆశించిన ఫలితం పొందకపోయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు ఈ దశాబ్ద కాలం మనం కాంగ్రెస్ కొరకు కష్టపడ్డాం మనం ఫలితాలు పొందలేదన్నారు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం మనల్ని పొమ్మనలేక పొగ పెట్టిందన్నారు దేశంలో ఎక్కడలేని విధంగా రైతుకు ఎకరానికి ఒక పంటకు 5000 చొప్పున ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు కమతంతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం కూడా రైతుకు 2000 రూపాయలు ఇస్తుందన్నారు టిఆర్ఎస్ 10,000 ఇచ్చింది మేం 15,000 ఇస్తామని చెప్పే సరికి ప్రజలు నమ్మి ఓటేసింద్రు అని అన్నారు రుణమాఫీ వచ్చిన వానికి వచ్చింది రానివారికి రాలేదన్నారు భూమిలేని రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇస్తామని చెప్పాం దరఖాస్తులు కూడా స్వీకరించాం కానీ ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదన్నారు భూమి ఉన్న రైతు బాధపడుతుండు భూమిలేని కూలి బాధపడుతున్నాడుఅని అన్నారు కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే మనం లక్ష తో పాటు తులం బంగారం అని చెప్పాం మరి ఏమైందన్నారు అధిష్టానం పట్టు కోల్పోయిందన్నారు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అయిపోయిందన్నారు పొమ్మనలేక పొగ పెట్టినట్టు చేసి నాకు మంత్రి ఇస్తానంటే నేను తొందర పడ్డాను అట అని అన్నారు నిన్న రేవంత్ రెడ్డి అంటుండు జీవన్ రెడ్డి పోయి కేసీఆర్ ముందు చేతులు కట్టుకుంటుండు అని కానీ కేసీఆర్ పోగానే నిలబడి గౌరవం ఇచ్చి అన్నా అని అన్నారని అన్నారు కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా మొత్తం సమావేశాన్ని పక్కనపెట్టి అందరి ఎమ్మెల్యేలు మంత్రులను పక్కనపెట్టి నన్ను పక్కన కూర్చో పెట్టుకున్నాడు యోగక్షేమలు అడిగి తెలుసుకుని ఏం కావాలంటే బోర్నపల్లి బ్రిడ్జి అడిగాను చేద్దామన్నాడు చేశాడు అని అన్నారు ఇప్పుడు ప్రజల్లో రేవంత్ రెడ్డి పోవాలా కేసీఆర్ రావాలి అనే నినాదం వచ్చిందన్నారు గిరిజనులకు ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లు 10 శాతం చేశారన్నారు దీనివల్ల గిరిజన బిడ్డలకు ప్రభుత్వ కొలువులు వస్తాయన్నారు ఎస్టి ఎస్సి ఎస్టీల్లో పేదవారు ఎక్కువుంటారు కాబట్టి గృహ నిర్మాణానికి 6 లక్షలు ఇవ్వాలని అనుకున్నాం కానీ ఇస్తున్నారా అని అన్నారు కెసిఆర్ మైనార్టీ ఎస్సి ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలను కట్టించారన్నారు కానీ వాటికి మనం ఇప్పటివరకు పర్మినెంట్ బిల్డింగులు కట్టించలేక పోయామన్నారు ఈ పరిస్థితులలో మనకు కెసిఆర్ నాయకత్వం అవసరం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమం లో కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గడువు లోగా పనులు పూర్తి చేయాలి

**◆కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**◆విద్యా సంవత్సరం ముందే స్కూల్ పనులు పూర్తి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలి పారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని విద్యా సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, నూతన తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్స రం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,ప్రారంభోత్స వాలకు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. పనుల వేగవంతం కోసం అవసరమైతే అదనపు షిఫ్ట్‌లు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో కూడా లైటింగ్ సదుపాయాలతో పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు పనులను మే 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ పీఆర్ శంకరయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ మహంకాళి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా ఇటీవల ఎన్నికైన మహంకాళి స్వామి నీ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్లే రామ్మూర్తి, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశాన్నివిజయవంతం చేయండి

ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం గురువారం పన్నూర్ గ్రామంలో గల సాయిరాం గార్డెన్ లో ఉదయం 9:30 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో శైలజా రాణి కోరారు. ఇట్టి సమావేశంలో ప్రస్తుతము అమలవుతున్న సంక్షేమ పథకముల గురించి మరియు రాబోవు కాలంలో అమలు చేయబోవు సంక్షేమ పథకముల గురించి వివరించడం జరుగుతుందని అలాగే అన్ని ప్రభుత్వ శాఖల మండల ప్రగతి నివేదికలు నివేదించబడునని ఈ సమావేశం మండల ప్రత్యేక అధికారి శ్రీనాథ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని కావున మండల స్థాయి అధికారులు, గ్రామంలసర్పంచులు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు స్వయం సహాయక సంఘ సభ్యులు ఉపాధి కూలీలు రైతు సంఘ నాయకులు వివిధ పథకములలో లబ్ధి పొందిన లబ్ధిదారులు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా నియామకమైన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్ మరియు జిల్లా కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ ను మంథని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ బుధవారం శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరు మున్ముందు మరిన్ని కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్ , జిల్లా సోషల్ మీడియా సెల్ అధ్యక్షులు ఆరెల్లి కిరణ్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి శివ గౌడ్ ,యువ నాయకులు మార్కొండ సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో సంబరాలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఉత్సాహంగా సంబరాలు నిర్వహించుకున్నారు. గ్రామానికి చెందిన 82 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కల్వచర్ల గ్రామాన్ని పూర్తిగా నిరక్ష్యంల్ల చేసిందని తీవ్రంగా విమర్శించారు. పదేళ్ల పాలనలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయకుండా పేదలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్పందించి, కల్వచర్ల గ్రామానికి చెందిన 82 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేయడం పేదల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే ఇండ్లు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, ఒర్రె సది, వేముల కనకయ్య, బంకు మల్లేష్, యాట సందీప్, రోడ్డ సంపత్, అసం రాజు, జంగిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ మార్కెట్‌లో మజ్జిగ పంపిణీ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలనీ మార్కెట్ లో వర్తకులు మరియు ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు శ్రీ సత్యసాయి భజన మండలి, కల్వచెర్ల నూక రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రజలకు మజ్జిగను పంపిణీ చేసి ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎక్కువగా నీరు తాగడం, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం, అవసరం లేకపోతే మధ్యాహ్న సమయంలో ఎండలో బయటకు వెళ్లకపోవడం, తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి సూచనలు చేశారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉపసమానం కలిగిస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ హన్మంతరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, శరణ్య యాదవ్, సత్యసాయి ఆధ్యాత్మిక సమన్వయకర్త రాజేశం, భాస్కర్, గరిగంటి రాజయ్య, శ్రీ మారుతి, లక్ష్మీ మ్రనారాయణ, వాణి, రాజలక్ష్మి మ్ర, శరణ్య, ఉమ, బండి సత్యనారాయణ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

చల్మెడ లక్ష్మీ మ్రనరసింహారావు

చందుర్తి, ఏప్రిల్ 15: ప్రభాతవార్త



యువత క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తిని నింపేందుకే కెసిఆర్ కప్ 2026 టోర్నమెంటును నిర్వహిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ మ్రనరసింహారావు అన్నారు. చందుర్తి మండలంలో కెసిఆర్ కప్ టోర్నమెంట్ లో ప్రథమ స్థానం గెలిచిన మూడపల్లి జట్టు కు రూ. 50వేల నగదు బహుమతి, రన్నరప్ గా జోగాపూర్ జట్టు కు 25 వేల బహుమతి చల్మెడ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష ్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించరని గుర్తు చేశారు. పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ను నిర్వహించినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుంటారన్నారు, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సర్పంచ్ లు చిలుక మల్లీశ్వరి అంజిబాబు, మరాటి మల్లిక్, నాయకులు తిప్పని శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ బైరగోని రమేష్, దారం బాల్ రెడ్డి, ప్రసాద్, సమీర్, పోతరాజు నగేష్, ఎండి ఇస్మాయిల్, దుమ్మ ఆనంద్, భూక్య గబ్బర్ సింగ్, గసికంటి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చందుర్తి ఎస్ఐ రమేష్

చందుర్తి, ఏప్రిల్ 15: ప్రభాతవార్త:



వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో బుధవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నమన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ మాట్లాడటం నిషేధమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదన్నారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 17న జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా రెండో పిఆర్సి కమిటీ గడువు ముగిసి 30 నెలలు కావస్తున్నా నివేదిక వెలువడలేదని, వెంటనే నివేదికను తెప్పించుకుని జూన్ 2 లోపు కొత్త పిఆర్సిని అమలు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 13 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, దీనివల్ల రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ విధివిధానాలను



ఖరారు చేసి ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనలో భాగంగా ఈ నెల 17వ తేదీన శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, అలాగే అన్ని డివిజన్, మండల కేంద్రాలలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోచైర్మన్లు ఎండి. వకీల్, మామిడి రమేష్, ఊకంటి అమరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు అమరనాథ్ రెడ్డి, హరికిరణ్, సురేష్, రాంరెడ్డి సహా పెద్ద సంఖ్యలో వివిధ సంఘాల జిల్లా నాయకులు సాహెద్ బాబు, గుర్రం శ్రీనివాస్ గౌడ్, హన్మంత రెడ్డి, చంద్ర శేఖర్, సుగుణాకర్, రాజశేఖర్, మధుకర్, హఫీజ్, శ్రీనివాస్, అరుణ, మధుసూదన్, మల్లయ్య, నగేష్, అక్షయ్, సుజాత లక్ష్మి, మాధవి, రహీం, గణేష్, సత్తయ్య, గంగాధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వకుంటే అగ్రవర్ణాలకే లాభం

చట్టసభల్లో బీసీ మహిళలకు 16.5 శాతం వాటా దక్కాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం)లో బీసీ మహిళలకు న్యాయం జరగాలంటే తప్పనిసరిగా సబ్ కోటా అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహిళలకు కేటాయించిన 33 శాతం రిజర్వేషన్‌లో 50 శాతం వాటాను బీసీ మహిళలకే కేటాయించాలని, అంటే మొత్తం సీట్లలో కనీసం 16.5 శాతం సబ్ కోటా ఉండాలని స్పష్టం చేశారు. సబ్ కోటా విధానం లేకపోతే కేవలం అగ్రవర్ణ మహిళలు మాత్రమే చట్టసభలకు ఎన్నికై లాభపడతారని, దీనివల్ల సామాజికంగా వెనుకబడిన బీసీ మహిళలు మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ జనాభాలో బీసీలు సుమారు 50 నుండి 52 శాతం వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత చట్టసభల్లో బీసీ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని వివేక్ పటేల్ గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చినప్పుడు ఈ పరిస్థితి మారాలంటే ఉప కోటా నిబంధనను చేర్చడం ఒక్కటే మార్గమని హితవు పలికారు. ఇదే తరుణంలో కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన తగిన నిధులు కేటాయించాలని కోరారు. అలాగే, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాల మాదిరిగానే బీసీ కుటుంబాలను కూడా విడివిడిగా లెక్కించాలని ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు.

## పట్టణ అభివృద్ధికి సేవలందిస్తున్న కార్మికుల కాళ్లు కడిగి సన్మానం

బీజేపీ నాయకుల వినూత్న కార్యక్రమం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ బీజేపీ నాయకులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కార్మికుల పట్ల గౌరవాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ స్వచ్ఛత, అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజంలో ప్రతి వృత్తికి సమాన గౌరవం ఉండాలని, అంబేద్కర్ ఆశయాలు అదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సత్కారం ద్వారా సమాజంలో కార్మికుల పట్ల గౌరవ భావన పెంపొందుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, మాన్ కి బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ కునారాపు రేణుక దేవి, పుచ్చకాయల హనుమంతరెడ్డి, కార్యక్రమ కన్వీనర్ ఎనగందుల ఎల్లయ్య, కోట నాగేశ్వర్, లంక శంకర్, బండారి లత, మల్కా భాగ్యలక్ష్మి ్మ, ఎర్రం సంతోష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, ఆగండ్ల గట్టయ్య, మాటూరి వెంకటస్వామి, గోస్కుల రవి, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడపవద్దు

నిబంధన ప్రకారం వాహనాలు నడపాలి

ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు బాధ్యత

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మైనర్లు వాహనాలను నడపవద్దని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు .జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు విద్యార్థులకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించారు. రహదారి నిబంధనలను చిన్న వయసు నుంచే అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులలో మార్పు తీసుకువచ్చేందుకు "ప్రియమైన నాన్నగారు, నా కోసం, అమ్మ కోసం దయచేసి శిరస్త్రాణం కొనండి" అనే సందేశంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఉత్తరాలు రాశారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం ధరించడం ప్రాణరక్షణకు ఎంత అవసరమో పిల్లలు తమ కుటుంబ సభ్యులకు వివరించారు. అలాగే రహదారి దాటేటప్పుడు గీతల గుర్తులను ఉపయోగించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, బడి బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిబంధనలు పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీలో చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే పై అవగాహన

మానవహారం నిర్వహించిన తహసిల్దార్, ఎస్ఐ. రమేష్






**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ అలాగే హెల్మెట్ యూస్ పై వారి తండ్రికి ఉత్తరం రాయించడం వారికి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులు వారి ప్రియమైన నాన్నగారికి, రోడుపై చాలా ప్రమాదాలు అవుతాయి. నాన్న హెల్మెట్ ధరించు మాకు తీసుకొనిరా. నాకు ఇంకా అమ్మకు కూడా హెల్మెట్ తీసుకు రా అని లేఖల ద్వారా విద్యార్థులు విజ్ఞప్తి చేసినారు వారితో తన తండ్రికి రోడ్ సేఫ్టీ, హెల్మెట్ ముఖ్యం అని వారికి ఉత్తరాన్ని రాయించారుఅనంతరం తహసిల్దార్ ఆఫీస్ సెంటర్లో విద్యార్థులచే మానవహారం నిర్వహించి ఓదెల తహసిల్దార్ ధీరేజ్ కుమార్ విద్యార్థులచే రోడ్డు సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారుట్రాఫిక్ సిగ్నల్స్ ని అలాగే గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఎలా జరిగాయి అని వీడియో ద్వారా వివరించారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధం రోడ్డు భద్రతను కాపాడేందుకు మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేదా మైనర్‌గా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయనితల్లిదండ్రులు, సంరక్షకులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం శిక్షార్హ నేరం. మైనర్ డ్రైవింగ్ చేస్తే భారీ జరిమానా, వాహన రిజిస్ట్రేషన్‌పై చర్యలు, అలాగే చట్టపరమైన శిక్షలు కూడా ఉండే అవకాశం ఉంది. 2024 నుంచే కొత్త నిబంధనల ప్రకారం మైనర్ డ్రైవింగ్‌పై రూ.25,000 జరిమానా, వాహన యజమానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని 'అరైవ్అలైవ్' ఉద్యమంలో భాగంగా ఎస్సై రమేష్ పోత్కపల్లి లో వశిష్ట పాఠశాల వద్ద రోడ్ సేఫ్టీ బోర్డును ఏర్పాటు చేసినారు అదేవిధంగా గుంపుల వారసంతలో రోడ్ సేఫ్టీ భద్రత పై అవగాహన కల్పించారు రోడ్డు మరణాలను 30!! తగ్గించే లక్ష ్యంతో ఓదెల మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, టీచర్లు విద్యార్థులు, పోత్కపల్లిలో పోలీస్ సిబ్బందితోపాటు వశిష్ట స్కూల్ కరస్పాండెంట్ మ్యాడ గోని అనిల్ గుంపులలో వారసంతకు వచ్చిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## యువత గమ్యం గంజాయి కాదు.. ఆట మైదానం కావాలి

పెద్దపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్





**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 'మత్తు వదులు మైదానంలో అడుగుపెట్టు' అనే పిలుపును స్ఫూర్తిగా తీసుకుని పెద్దపల్లి నియోజకవర్గంలో మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు మొదలయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జి వెంకటేష్ టాస్ వేసి టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, యువత మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రీడల్లో రాణించడం ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయి అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా దక్కించుకోవచ్చని సూచించారు. ఈ టోర్నీ యువతలో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనల మేరకు ఈ క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేశామన్నారు. క్రీడాకారులు తమలోని ప్రతిభను రూపించుకోవడానికి ఇది సరైన వేదిక అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు తిరుమలేశ్ యాదవ్, ఆయుబ్ భాయ్, అభినయ్ గౌడ్, మధుకర్, శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, రాహుల్, అజయ్ యాదవ్, దేవేందర్ రెడ్డి, రాజ్ కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి ప్రతీక గుండేటి జన్మదిన వేడుకలు

**ఓదెల, ప్రభాతవార్త :**

పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ డైరెక్టర్ జంగం కొమురయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఉద్యమ స్ఫూర్తి ప్రతీక, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మిత్రులు, అనుచరులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకుని, ఐలయ్య యాదవ్ పేరుమీద ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఆలయంలో భక్తులకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో గుండేటి ఐలయ్య యాదవ్ పాత్ర అపారమని, ఉద్యమ కాలంలో ఎన్నో కష్టాలను భరించి ప్రజల కోసం పోరాడిన నిజమైన ఉద్యమ యోధుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా, ఓదెల మండల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజానాయకుడిగా అభివర్ణించారు. ఓదెల మల్లన్న ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత పదవులు అలంకరించి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టి ప్రజాసేవను విస్తరించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించి, సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని ప్రజల మధ్య జరుపుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు జంగం కొమురయ్య, కందుల అశోక్ పటేల్, సతురి రాజేశం, తాత ఐలయ్య, కృష్ణా, ఓదెలు, చేరలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వాహన దారులు....
## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### మండల విద్యాధికారి .



**వీణవంక, ప్రభాతవార్త:** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి,క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ,ఒక వేళ భద్రత నియమాలు పాటించకుండా ప్రమాదాలలో మృతి చెందడముతో ఆయా కుటుంబాలు రోడ్డు పడి ఇబ్బందులేదుకుంటారని వీణ వంక మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి,ఎస్సై ఆవుల తిరుపతిలు అన్నారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి సూచన మేరకు ప్రజాపాలన ...ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం వీణ వంక మండల కేంద్రంలో విద్యార్థులతో రోడ్డు భద్రత పై అరైవ్..అలైవ్ కార్య క్రమం ఎస్సై ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ ముఖ్యంగా వేసవి సెలవులలో మైనర్ విద్యార్థులు,తల్లి దండ్రులకు తెలియకుండానే , వాహానాలను నడిపే అర్హత లేకున్న అధిక వేగంగా వెళ్తూ అనే మంది మృతి చెందారని వివరించారు.అందుకని ప్రతి విద్యార్థి,యువకుడు పరిపక్వ వయస్సు కలిగి,దానితో లైసెన్స్ కలిగినప్పుడు వాహనాలు నడిపితే ఇంటినుండి వెళ్ళిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరుకుంటారని తెలిపారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి,ప్రమాదాలు గురికాకుండా ఉండాలని కోరాడు.........మోడల్ స్కూల్ విద్యార్థు లకు అవగాహన.....వీణవంక మండలములోని ఘనముక్కుల మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎస్సై ఆవుల తిరుపతి రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించడంతో పాటు వారి తల్లితండ్రులకు పోస్ట్ కార్డ్ ద్వారా రోడ్డు భద్రత నియమాలు పంపించే విధంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్,వార్డ్ సభ్యులు శ్రీకాంత్ , రమేష్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మొయిజ్ బెగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళ సంఘ భవనానికి భూమి పూజ

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:**



ఇల్లందుకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బండారి మహేందర్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గు వేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి మహేందర్ లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, అన్ని రకాల వసతులు కలిపిస్తున్నారు. గ్రామంలో పేర్కొన్న ప్రతి సమస్యను అధికారుల చొరవతో పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తా మన్నారు. గతంలో ఉన్న సమస్యలను, ప్రస్తుత సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామంలో ప్రజలను కుటుంబ సభ్యులుగా కాపాడుకుంటామని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## ఎం జి యు విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన.

నార్కట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 15



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం చరిత్ర మరియు టూరిజం విభాగం విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పానగల్ లోని ఛాయా సోమేశ్వర ఆలయం,పచ్చల సోమేశ్వర ఆలయం మరియు మ్యూజియంతో పాటు పానగల్ ఉదయ సముద్రం తటకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆచార్య విజయబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థులకు పురావస్తు జ్ఞానం, శిల్ప కళా వైభవం తాలూకు చారిత్రక ఆధారాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రశస్తమైన ఛాయా సోమేశ్వర ఆలయం నాటి సాంకేతికత విద్యార్థులకు అర్థం చేసుకోవడంతోపాటు నాటి సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆచార్య విజయబాబు, డా పనస రామకృష్ణ, డా షరీఫ్, వివేక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాలలో
## సెయింట్ మేరీ స్కూల్ విజయకేతనం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 15

సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారు. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సంపాదించి అందరి మన్ననలు పొందారు. పాఠశాలకు చెందిన విద్యార్థులలో మొదటి స్థానంలో అండ్ అక్షిత్ 480/500,రెండవ స్థానంలో ఎస్ సాహితీ 472/500, మూడవ స్థానంలో మేఘన 469/500, నాలుగవ స్థానంలో జి.భావన 447/500, ఐదవ స్థానంలో కె.రిషిత445/500, ఆరవ స్థానంలో ఎం మన్విత్ కుమార్ 430/500 ప్రతిభను చాటుకోవడం జరిగింది. విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ బాల అభినందనలు తెలిపారు.

## హెల్మెట్ ధరించండి
## ప్రాణాలను రక్షించుకోండి

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 15** ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా ఈరోజు రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో, అన్ని స్కూల్స్ నుండి ర్యాలీగా వస్తూ బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, ఎంఈఓ వెన్నం శ్రీనివాస్, జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపాల్ గారే కృష్ణమూర్తి, గురుకుల ప్రిన్సిపల్, స్టాఫ్ అందరూ పాల్గొని వాహన చోదకులకి హెల్మెట్ ఎంత ఆవశ్యకత పిల్లలతో ప్రోగ్రాం చేసి రోడ్డు మీద వస్తున్న బైకర్లను ఆపి మీకు హెల్మెట్ ఉందా లేదా హెల్మెట్ పెట్టుకోండి మీ ప్రాణాలు రక్షించుకోండి బస్సు కార్ డ్రైవర్లకి సీట్ బెల్ట్ ముఖ్యమని హై స్కూల్ పిల్లలు వారిని మోటివేషన్ చేసినారు. ఇట్టి కార్యక్రమం అందరికీ అవగాహన కల్పించడం జరిగింది.

## వడగాలుల ముప్పు...
## అప్రమత్తంగా ఉండాలి

### .జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,
### ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు
### బయటకు రావద్దని సూచన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండేదున అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని తెలిపారు. వడదెబ్బ కారణంగా గుండె వేగం పెరగడం, తలనొప్పి, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, రుమాలు వాడాలని, త్రాగునీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని సూచించారు.పలచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు లేదా ఇంట్లో తయారు చేసిన ఓ ఆర్ఎస్ ద్రావణం తీసుకుంటే వడదెబ్బ నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. లక్షణాలు తీవ్రమైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని స్పష్టం చేశారు.గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాల్లో మైక్ ప్రకటనలు, అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.పశువులు, మొక్కలకు తగిన నీటి సరఫరా చేయడంతో పాటు, గ్రామపంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## మండల సభలకు సర్వం సిద్ధం

### 16న మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో సభలు.
### సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన.
### అన్ని వసతులు కల్పించాలని
### కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16న నిర్వహించనున్న మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధి కారులతో మాట్లాడిన కలెక్టర్, సభా వేదికలను ముందుగానే పరిశీలించి నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, లబ్ధిదారుల వివరాలు సభల్లో వెల్లడించాలని సూచించారు. గ్రామ సభలలో వచ్చిన అర్జీలను ముందుగానే పరిష్కరించాలని ఆదేశించారు. సభల్లో రాష్ట్ర గేయం, ముఖ్యమంత్రి సందేశం వినిపించడం,"అరైవ్అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంపై అవగాహన కల్పించడం తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల పాల్గొనికతో సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి
## ఎమ్మెల్యే పరామర్శ.

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణ వంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మాసా డి మాధవ రావు రెండవ కుమారుడు శ్రీధర్ రావు మూడు రోజుల క్రితం గుండెపోటు తో మరణించాడు. తమ గ్రామ నాయకుల ద్వారా సమాచార మందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం ఆ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యుల ను పరామర్శించి,మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మాజీ సర్పంచులు మోరే సార య్య,గొట్టే ముక్కల సంపత్ రావు బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఎండల వల్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మార్వో సృజన్ కుమార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలం ఎమ్మార్వో సృజన్ కుమార్ మండల ప్రజల్ని అప్రమత్తం చేసినారు. ఎండలు గత కొన్ని రోజుల నుండి 35 నుంచి 45 డిగ్రీస్ వరకు ఎండలు విపరీతంగా పెరగడం వలన ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు ఎవరు వెళ్లొద్దని ఎండల వల్ల గోవిందపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆదేశాలు జారీ చేసినారు. విపరీతంగా ఎండలు ఉన్నందువలన ప్రజలు పొద్దుగాలనే వారి కార్యక్రమాలను ముగించుకొని ఇండ్ల వద్దనే ఉండాలని మండల ప్రజలకు సూచించినారు. ఎండలు తీవ్రంగా ఉన్నందువలన మండలంలోని ప్రజలు బయట ఎక్కువ తిరగడం వలన ప్రజలు వడ దెబ్బలు తగులుతాయని అన్నారు. ఎవరికైనా మండలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సమయంలో వడదెబ్బలు తగులుతే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఎమ్మార్వో సృజన్ కుమార్ అన్నారు.

## కాల్చి బూడిద చేసిన సుపారి గ్యాంగ్...

గోవిందరావుపేట ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈ నెల 3న పరకాలకు చెందిన ఒక వ్యక్తిని తీసుకువచ్చి హతమార్చి కాల్చి బూడిద చేసి న సంఘటన జరిగింది. క్రైమ్ వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శిరం శెట్టి వెంకటేశ్వర్లు 31 పరకాల కు చెందిన దంపతుల విషయంలో ఐదు లక్షల సుపారి తీసుకొని ఈ దుర్ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈనెల మూడున సదరు వ్యక్తిని పరకాల నుండి తీసుకువచ్చి మద్యం తాపించి ఫ్రూట్ పారం ఏరియాలో పెట్రోల్ తో తగలబెట్టి, కాలిపోగా మిగిలిన ఎముకలను దెయ్యాలవాగులో కలిపినట్లు తెలుస్తోంది. పరకాల పోలీసులతోపాటు స్థానిక పోలీసులు బుధవారం పూర్తిస్థాయిలో విచారణ జరిపారు. నేరం అంగీకారం అయినప్పటికీని మరికొన్ని వివరాల దృష్ట్యా గురువారం మీడియా ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.